

మీ బానిసత్వాన్ని మీరే పోగొట్టుకోవాలి
అందుకు ఎవరిపైన ఆధారపడొద్దు
- డా బీఆర్ అంబేద్కర్

REGD NO : APTEL 16144

# జనస్వరం

పవర్

అక్షరమే ఆయుధం

www.janaswaram.com

**పాఠకులకు విజ్ఞప్తి**

జనస్వరం న్యూస్ తెలుగు వారపత్రిక ద్వారా తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్ని కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి.
మా మెయిల్ ఐడీ : janaswaramnews@gmail.com
మొబైల్ నెంబర్ : 9642067900

సంపుటి : 1 | సంచిక : 103 | ఎడిటర్ : నరేష్ సాకే | వార సంచిక : (17-07-2022) | పేజీలు : 11


# జనసేన గురించి ఆలోచించండి... ఆశీర్వదించండి

- రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కోసం జనసేనకు అవకాశం ఇవ్వండి
- జనసేన అభ్యర్ధిలో నన్ను చూడండి
- పటిష్టమైన పాలనకు జనసేన వ్యూహం
- గోదావరి జిల్లాల నుంచి మొదలయ్యే మార్పు పులివెందులను తాకాలి
- వైసీపీ వాళ్ళకు నోరు, చెయ్యి లేస్తే... మాకూ నోరు, చెయ్యి లేస్తుంది.
- అన్నగా అమ్మేస్తున్నాడు... మామయ్యగా ముంచేస్తున్నాడు!
- అంబేద్కర్ స్ఫూర్తిని వైసీపీ కాలరాస్తోంది.
- అన్ని వర్గాలను ఈ ప్రభుత్వం మోసం చేసింది.
- ప్రజలపై కక్షగట్టి అధికారం తెచ్చుకొని ఇప్పుడు కక్ష తీర్చుకుంటున్నారు.
- ఆంధ్రప్రదేశ్ ను ఆర్థిక అభివృద్ధి దిశగా ముందుకు తీసుకువెళ్తాం
- మండపేటలో కౌలు రైతుల భరోసా యాత్రలో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్



**మండపేట, (జనస్వరం) :** "నేను... ఇప్పటికిప్పుడు రాజకీయాల్లోకి వచ్చి ఓట్లు వేయమని అడగడం లేదు. దశాబ్దంన్నర నుంచి ప్రజల కష్టాలను నిశితంగా పరిశీలించాను. క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలను అర్థం చేసుకున్నాను. ప్రజల కోసం జనసేన నిలబడుతుందా..? పవన్ కళ్యాణ్ వ్యక్తిత్వం ఏంటి? జనసేన పార్టీ పాలన ఎలా ఉంటుంది? అని మీరే ఆలోచించుకోండి. మీ కుటుంబ సభ్యులతో, మిత్రులతో చర్చించుకోండి. ఆలోచించి ఆశీర్వదించండి. నాకు ఎప్పుడు ఇవ్వడమే తప్ప అడగడం తెలియదు. కానీ రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కోసం కచ్చితంగా జనసేనకు అవకాశం ఇవ్వాలని, మీరంతా దీనిపై చర్చించుకుని ఆశీర్వదించాలని జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. శనివారం మండపేటలో కౌలు రైతు భరోసా యాత్ర సభ నిర్వహించారు. రాజమండ్రిలో ఉదయం 11 గం.కు మొదలైన యాత్ర మండపేట చేరేందుకు సాయంత్రం 5గం. దాటింది. రాజానగరం, రాజమండ్రి అర్బన్, రాజమండ్రి రూరల్, కొత్తపేట నియోజకవర్గాల మీదుగా ఈ యాత్ర సాగింది. దారి పొడవున జనసేన నాయకులు, కార్యకర్తలు, యువకులు, మహిళలు నీరాజనాలు పలికారు. ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతులకు సంబంధించిన కుటుంబాలను మండపేటలోని సభా వేదికపై పరామర్శించి ఒక్కో కుటుంబానికి రూ.లక్ష చెక్కు అందచేశారు. ఈ వేదికపై 51 మందికి చెక్కులు అందచేశారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ ప్రసంగిస్తూ.. ప్రజాక్షేత్రంలో ఎలాంటి బెదురుటెరుకు లేకుండా నిలబడతాం. ప్రజలకు అద్భుతమైన పాలన అందించడానికి జనసేన పార్టీ సిద్దంగా ఉంది. పోటీ చేసే జనసిన అభ్యర్థిలో నన్ను చూడండి. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి, ఆర్థిక పురోభివృద్ధి కోసం జనసేన పార్టీ పటిష్టమైన ప్రణాళికతో ముందుకు వెళుతుంది. నా కంఠంలో ప్రాణం ఉండగా అవినీతికి ఆస్కారం ఇవ్వను. కచ్చితంగా మీ అందరి ఆశీర్వాదంతో వచ్చే ఎన్నికల్లో జనసేన జెండాను ఎగురవేస్తాం. మీకు జవాబుదారీగా ఉంటాం.

**- బూటకపు మాటలకు బలి చేస్తున్నారు.**

అన్న వస్తున్నాడు... మామయ్య వస్తున్నాడు... మంచి రోజులు వస్తున్నాయని మభ్య పెట్టారు. అమలు చేయలేని హామీలు ఇష్టానుసారం ఇచ్చేశారు. అధికారమే పరమావధిగా నోటికొచ్చిన ప్రతి వాగ్దానం చేశారు. ఇప్పుడు ప్రజలను ఆనాటి బూటకపు మాటలకు బలి చేస్తున్నారు సీపీఎస్ రద్దు చేస్తామని, యువతకు ఉద్యోగాలు ఇచ్చేస్తామని రకరకాల మాటలు చెప్పారు. అడిగినదానికి, అడగని దానికి కూడా అధికారం కోసం హామీలు వర్షం కురిపించిన ఘనత వైసీపీ నాయకులకే దక్కుతుంది.


**పాదయాత్ర చేసినవాళ్ళంతా మహానుభావులు అయిపోరు**

పాలనలో కులం చూడం.. మతం చూడం.. ప్రాంతం చూడం.. రాజకీయం అస్సలు చూడడం అని చిలక పలుకులు పలికిన వ్యక్తులే.. ఇప్పుడు వాటిని ప్రాతిపదికగా చేసుకొని పాలన చేస్తున్నారు. కులాల మధ్య చిచ్చులు పెట్టి ఓట్లు పొందాలని కుట్రలు.. పన్నుతున్నారు. ప్రజలపై కక్ష కట్టి మరి అధికారం కోసం పాదయాత్రలు చేశారు. ఆ అధికారం అందగానే ప్రజలపై కక్ష. తీర్చుకుంటున్నారు. అప్పట్లో మహాత్మా గాంధీ,

వివరాలు 4లో..

## గోతుల మధ్య రోడ్డును వెదుక్కోవల్సి వస్తోంది

- రోడ్లు ఈత కొలనులను తలపిస్తున్నాయి
- జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్




**అమరావతి, (జనస్వరం) :** రోడ్ల దుస్థితి తెలిపేలా #GoodMorningCMSir డిజిటల్ క్యాంపెయిన్ రోడ్ల మీద ప్రయాణిస్తున్నప్పుడు ఒకటీ అరా గోతులు కనిపించడం సహజం. కానీ మన రాష్ట్రంలో మాత్రం గోతుల మధ్య రోడ్డును వెతుక్కోవలసిన పరిస్థితి నెలకొంది. కొన్ని రహదారులను చూస్తుంటే ఏకంగా స్విమ్మింగ్ పూల్స్‌ను తలపిస్తున్నాయి. రోడ్ల అభివృద్ధి, కనీసం మరమ్మతులు చేయాలనే బాధ్యతను వైసీపీ ప్రభుత్వం గాలికొదిలేసింది. వారికి బాధ్యత గుర్తు చేయాలనే #GoodMorningCMSir అనే హాష్ ట్యాగ్ తో ఈ నెల 15, 16, 17 తేదీల్లో జనసేన పార్టీ డిజిటల్ క్యాంపెయిన్ ప్రారంభిస్తోంది. జులై నెల 15 నాటికల్లా దెబ్బ తిన్న రోడ్ల మరమ్మతు పనులు పూర్తి చేసి ప్రతిపక్షాల నోరు మూయిస్తామని ముఖ్యమంత్రి ఛాలెంజ్ చేశారు. ఆ ఛాలెంజ్‌ను స్వీకరించి రోడ్ల దుస్థితిపై ముఖ్యమంత్రి కళ్లు తెరిపించాలనే ఉద్దేశంతో ఈ డిజిటల్ క్యాంపెయిన్‌కు శ్రీకారం చుట్టాం. దెబ్బ తిన్న రోడ్ల దుస్థితిపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని #GoodMorningCMSir అనే హాష్ ట్యాగ్ తో గత ఏడాది సెప్టెంబర్ 2, 3, 4 తేదీల్లో డిజిటల్ క్యాంపెయిన్ చేశాం.

**పందుల కోసం రోడ్లు వేయడం మానేశారు**

ఆర్ అండ్ బి పరిధిలో స్టేట్ హైవేలు 14,722 కి.మీ, మేజర్ డిస్ట్రిక్ట్ రోడ్లు 32,240 కి.మీ, ఇతర రోడ్లు 6100 కి.మీ ఉన్నాయి. ముఖ్యంగా 9,222 కి.మీ పంచాయతీ రోడ్లు మరమ్మతుల కోసం రూ.1,072 కోట్లు కేటాయించామని ప్రభుత్వం ఏప్రిల్ నెలలో ప్రకటించింది. దెబ్బ తిన్న రోడ్ల మరమ్మతు పనులు జోరుగా సాగుతున్నాయని చెబుతున్నారు. క్షేత్రస్థాయిలో పరిస్థితి మాత్రం మరో రకంగా ఉంది. రోడ్లపై పందులు స్వైర విహారం చేస్తున్నాయి. మూగ జీవాలు కదా.. వాటిని ఎందుకు ఇబ్బంది పెట్టాలి అనుకున్నారో ఏమో గానీ వైసీపీ నాయకులు రోడ్లు వేయడం మానేశారు.

**ఆ నిధులు ఎటు పోతున్నాయ్...?**

ఏటా కనీసం 8 వేల కిమీ రోడ్లు మెయింటినెన్స్, మరమత్తు పనులు చేయాలి. ఇందుకోసం దాదాపు రూ.1500 కోట్లు కేటాయించాల్సి ఉంటుంది. ఇది కాకుండా పీరియాడికల్ మెయింటినెన్స్, రిపేర్లు చేయాలి. ఇందుకోసం మరో రూ. 500 కోట్లు అదనంగా అవసరం ఉంటుంది. నాన్ ప్లాన్ బడ్జెట్లో చూపిస్తారు. అయితే దీనిపై ప్రభుత్వం దృష్టిపెట్టడం మానేసింది. ఈ మూడేళ్లలో మెయింటినెన్స్, మరమత్తు పనులు చేయకపోవడంతో రహదారులు చాలా వరకు దెబ్బ తిన్నాయి. 30 వేల కిమీ మేర రోడ్లు

వివరాలు 4లో..




## ముఖ్యమంత్రి అసత్యాలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు

- కౌలు రైతు ఆత్మహత్యలను చులకన చేసి మాట్లాడడం వారి కుటుంబాలను అవమానించడమే..
- వైసీపీ అధికారంలోకి వచ్చాక 3 వేల మంది ఆత్మహత్యలు చేసుకున్నారు.
- ఒక్క తూ.గో జిల్లాలోనే 53 మంది బలవన్మరణాలకు పాల్పడ్డారు
- ముఖ్యమంత్రి మొద్దు నిద్ర వదిలి వాస్తవాలు చూడాలి
- పవన్ కళ్యాణ్ వస్తున్నారనే రోడ్లు వేశారు... నష్టపరిహారం ఇచ్చారు.
- ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఆత్మహత్య చేసుకున్న ప్రతి కౌలు రైతుకు నష్టపరిహారం ఇవ్వాలి
- జనసేన పార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్



**మండపేట, (జనస్వరం)** : కౌలు రైతు భరోసా రచ్చ బండలో జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ కౌలు రైతుల ఆత్మహత్యలు విషయంలో ముఖ్య మంత్రి అసత్యాలు మాట్లాడుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ తప్పుపట్టారు. సాగు నష్టాల బరించలేక కౌలు రైతులు బలవన్మరణాలకు పాల్పడితే వారి మరణాలను చులకన చేసేలా మాట్లాడటం సబబు కాదన్నారు. ముఖ్యమంత్రి ఇప్పటికైనా మొద్దు నిద్రవీడి ఆత్మహత్యలకు పాల్పడ కౌలు రైతులకు ప్రభు త్వం నుంచి రూ. 7 లక్షల చొప్పున నష్ట పరిహారం అందించా లని డిమాండ్ చేశారు. జనసేన కౌలు రైతు భరోసా యాత్రలో భాగంగా శనివా రం సాయంత్రం తూర్పుగోదావరి జిల్లా మండపేటలో

వివరాలు 4లో..

# రోడ్డు ఆవశ్యకత - అభివృద్ధికి మార్గం



ఒక ప్రదేశం నుండి ఇంకొక ప్రదేశంకు ప్రయాణించడానికి చాల విస్తారంగా ఉపయోగించే రవాణా మార్గం రోడ్డు మార్గం. ఏ దేశంలో అయినా ప్రాంతంలో అయినా రోడ్లు ప్రధాన భూ రవాణా వ్యవస్థగా పరిగణిస్తారు. కేవలం ప్రజల్ని ఒక స్థానం నుండి ఇంకొక స్థానానికి తీసుకొని పోవడానికే కాకుండా రోజు వారి సరుకులు, వస్తువులు ఇతరత్రా రవాణా చేసుకునేందుకు కూడా రోడ్డు రవాణా ఉపయోగ పడుతుంది. రాష్ట్రాల నుండి పల్లెల వరకు ప్రతి ఊరి నలుమూలలకు చేరగలిగేదే రోడ్డు రవాణా. రైలు మార్గాలు, నీటి మార్గాలు, వాయు మార్గాలు చేరలేని మారుమూల ప్రదేశాలకి సైతం చేరువ చేయగలిగేవే రోడ్డు మార్గాలకు కలవు. రోడ్డు అభివృద్ధి అంటే పరోక్షంగా ఆ ప్రాంత అభివృద్ధి అవుతుంది. రోడ్డు అభివృద్ధి చెందితే రవాణా సౌకర్యం కలిగి ప్రాంత అభివృద్ధికి తోడ్పడుతుంది. రోడ్లు మన అవసరం మాత్రమే కాదు. మన ప్రాణాన్ని రక్షిస్తాయి. మనకు భద్రతను ఇస్తాయి. ఒక అభివృద్ధి చెందే దేశ అభివృద్ధిలో కీలక భూమిక పోషిస్తాయి. నిర్మాణ రంగంలో మరియు నిర్వాహణ రంగంలో రోడ్ల నిర్మాణం భారీ శ్రమతో, భారీ మెషీన్లతో, భారీ ఖర్చులతో కూడుకున్న విషయం. అందుకే ఇందులో భారీ ఉపాధి అవకాశాలు వచ్చే పరిస్థితులు ఉన్నాయి. ముఖ్యంగా స్థానికులకు ఉపాధి సృష్టించగలము. మనం వివిధ రకాల రోడ్లు, అవి నిర్మాణ మరియు నిర్వాహణ బాధ్యతల మండలుల గురించి, రోడ్ల నిర్మాణానికి ఎవరిని సంప్రదించాలి అనే విషయాల గురించి వీలైనంత తెలుసుకుందాం.

**రోడ్లు వర్గీకరణ :**

రోడ్లు అక్కడ పరిస్థితులు, ట్రాఫిక్ వాల్యూం, ఆర్థిక వ్యవస్థ, ట్రాఫిక్ రకాలు మొదలగునవి పరిగణంలోకి తీసుకొని వర్గీకరిస్తారు. ఇందులో ప్రధానమైనవి : ఎక్స్‌ప్రెస్ రహదారులు, జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారులు, జిల్లా రహదారులు, ఇతర రోడ్లు (పట్టణ, గ్రామీణ రోడ్లు).

**ఎక్స్ ప్రెస్ రహదారులు :**

ట్రాఫిక్‌ని పాక్షికంగా లేదా పూర్తిగా నియంత్రించబడిన హైవేని ఎక్స్ ప్రెస్ హైవే అంటాము. ఈ హైవే లు బహుళ లేన్లతో విభజించిన లేదా అడ్డరోడ్డు కలిగిన హై స్పీడ్ రహదారులు. వీటి పర్యవేక్షణ జాతీయ రహదారుల మండలి (National Highway Authority of India) చూసుకుంటుంది. ఈ జాతీయ రహదారుల మండలి రోడ్లు మరియు హైవే మంత్రిత్వ శాఖ (MoRTH) పరిధిలో పని చేస్తుంది. మొత్తం 1445 కిమీ ఎక్స్ ప్రెస్ హైవేలు దేశం మొత్తంలో ఉన్నాయి. అందులో మొదటి ముంబై-పూణే ఎక్స్ ప్రెస్ హైవే 94.5 కిమీ పొడవుతో 2002లో నిర్మించబడింది.

**జాతీయ రహదారులు :**

దేశ రాజధానికి అనుసంధానించే ప్రధాన రహదారులను జాతీయ రహదారులు అంటాము. కనీసం రెండు లేన్లతో దేశమంతటా విస్తరించి ఉంటుంది.వీటి పర్యవేక్షణ జాతీయ రహదారుల మండలి (National Highway Authority of India) చూసుకుంటుంది. ఈ జాతీయ రహదారుల మండలి రోడ్లు మరియు హైవే మంత్రిత్వ శాఖ (MoRTH) పరిధిలో పని చేస్తుంది. ఎన్‌హెచ్-44 ఇది ఉత్తరాన శ్రీనగర్ నుండి దక్షిణాన కన్యాకుమారి వరకు 3,745 కిలోమీటర్ల పొడవున భారత దేశంలో అతి పొడవైన జాతీయ రహదారి.

**రాష్ట్ర రహదారులు :**

రాష్ట్రంలో ప్రధాన నగరాలు, పట్టణాలను అనుసంధానించే రెండవ అతి ప్రధాన రహదారులు రాష్ట్ర రహదారులు. వీటి పర్యవేక్షణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని పబ్లిక్వర్క్స్ విభాగం (పీడబ్ల్యూడీ) వారు చూసుకుంటారు. రాష్ట్ర రహదారులు చివరికి జాతీయ రహదారిలో కలుస్తాయి.

**జిల్లా రహదారులు :**

ప్రధాన రాష్ట్ర రహ దారులు మరియు జాతీయ రహదారులకు అనుసంధానంగా జిల్లా రహదారులు పని చేస్తాయి. నగరంలోనే జిల్లా రహదారులు ఉంటాయి. వీటి పర్యవేక్షణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని పబ్లిక్ వర్క్స్ విభాగం (పీడబ్ల్యూడీ) వారు చూసుకుంటారు.

**ఇతర రోడ్లు :**

ఇతర రోడ్లలో ప్రధానంగా గ్రామీణ రోడ్ల గురించి మాట్లాడుకోవాలి. ఇవి సమీపాన ఉన్న జిల్లా ప్రధాన రోడ్లు, రాష్ట్ర ప్రధాన రోడ్లు, జాతీయ రహదారులను కలుపుతాయి. 2000 సం.రం ముందు వరకు రాష్ట్ర ప్రభుత్వాలు వీటిని నిర్మించేవి. 2000 సం.రం తర్వాత నుండి గ్రామీణ రోడ్లు ప్రధాన మంత్రి గ్రామ సడక్ యోజన (పీఎంజీఎస్‌వై) పథకం కింద నిర్మిస్తున్నారు. వీటి నిర్వహణ రాష్ట్ర ప్రభుత్వం పరిధిలోకి వస్తుంది.

**వివిధ రకాల రోడ్లు :**

మట్టి రోడ్లు తక్కువ ఖర్చుతో పూర్తయ్యి మట్టితో వేయబడుతాయి. సాధారణంగా తక్కువ ట్రాఫిక్ ప్రాంతాలలో మరియు గ్రామాలలో ఇవి వేస్తుంటారు. తక్కువ ఖర్చు మరియు తక్కువ నాణ్యతతో కూడిన రోడ్లు. కంకర రోడ్లు మట్టి రోడ్లతో పోలిస్తే ఇవి కొంచెం నాణ్యత మరియు ఖర్చు కూడా ఎక్కువే. ఇందులో కంకర మరియు ఇసుక మిశ్రమంతో కలిపి నిర్మిస్తారు. డబ్ల్యూబీఎం రోడ్లు పిండి చేసిన కంకర లేదా తక్కువ పరిమాణం గల కంకర ఈ రకం రోడ్ నిర్మాణంలో బేస్ పదార్థంగా ఉపయోగిస్తారు. ఎక్కువ ట్రాఫిక్‌ని లేదా ఎక్కువ బరువుని తట్టుకోలేవు కాని కంకర రోడ్‌తో పోలిస్తే మెరుగైన పనితీరు చూపిస్తాయి. కాంక్రీట్ రోడ్లకి నిర్మాణ ఖర్చు ఎక్కువ నిర్వాహణ ఖర్చు తక్కువ. కాని పట్టుత్వం తక్కువ ఉండడం వలన వాహనాలు స్కిడ్ అయ్యే ప్రమాదంఎక్కువ. అందుకే రహదారుల నిర్మాణంలో ఈ రకాల రోడ్లు తక్కువ ఉపయోగిస్తారు. ఎక్కువ ట్రాఫిక్ మరియు బరువుని సైతం తట్టుకోగలవు. నిర్మాణ సమయం కూడా ఎక్కువే. బిటుమేన్ రోడ్లు ప్రపంచవ్యాప్తంగా రహదారుల నిర్మాణంలో ఎక్కువగా ఉపయోగించే రోడ్లు బిటుమెన్ రోడ్లు. వీటి నిర్మాణ వ్యయం తక్కువ నిర్వాహణ వ్యయం ఎక్కువ. నేల సామర్థ్యం మరియు రకం బట్టి వివిధ రకాల గ్రేడ్లుగా విభజించి బిటుమెన్ రోడ్లు వేస్తారు.

**రోడ్లు వివిధ కాంట్రాక్ట్ పద్ధతుల ద్వారా నిర్మిస్తారు. అందులో ప్రధానమైనది :**

PPP(PUBLIC PRIVATE PARTNERSHIP) **పద్ధతి:**

ఈ విధమైన వాణిజ్య పరమైన ఒప్పందం ప్రభుత్వ మరియు ప్రైవేటు భాగస్వామ్యంతో జరుగుతాయి. ఇందులో ప్రజా సేవ అందించడానికి ఒక ప్రైవేటు రంగానికి ప్రభుత్వ ఆస్తులు నిర్వహణకు గాని పెట్టుబడులు పెట్టడానికి కాని ప్రభుత్వం ఆహ్వానిస్తుంది. ఇందులో పేర్కొన్న లేదా ముందుగా నిర్దేశించిన విధంగా ప్రభుత్వానికి ప్రైవేటు సంస్థకు మధ్య రిస్క్ కేటాయించబడుతుంది. పనులు బాగా నిర్వహించినప్పుడు ముందుగా అనుకున్న విధంగా డబ్బులు లేదా ప్రోత్సాహకాలు ప్రైవేటు సంస్థ కి ప్రభుత్వం చెల్లిస్తుంది. ఇలాంటి పద్ధతుల ద్వారా నిర్మించడం వలన కొంత పరిధి కాలం వరకు నిర్మించిన

## ఎడిటోరియల్

భాగాన్ని ప్రైవేటు సంస్థ నిర్వహణ కూడా చూసుకుంటుంది.

**ప్రభుత్వాన్ని రోడ్లు వేయమని ఎలా అభ్యర్థించాలి :**

ప్రభుత్వం చేత అడిగి పని చేయించుకునే హక్కు దేశంలోని ప్రతి ఒక్క పౌరుడుకి ఉంది. కాని ప్రతి దానికి ఒక నియమ నిబంధనలు తప్పక ఉంటాయి. అది మాత్రమే కాదు ప్రభుత్వాన్ని లేదా ప్రాంతీయ నాయకులని ప్రశ్నించే ముందు వాళ్ళు పదవులో ఉన్నారని మనం గుర్తు పెట్టుకోవాలి. అడిగి పని చేయించుకోవడం మన హక్కు ఎలానో, పని చేయకపోతే ప్రశ్నించడం కూడా దేశ పౌరునిగా మన హక్కు. జాతీయ రహదారులు లేదా హైవే మంత్రిత్వ శాఖ (MoRTH) పరిధిలోని రోడ్ల గురించి కంప్లైంట్ లేదా సమస్యల గురించి దగ్గరలో ఉన్న జాతీయ రహదారుల రీజినల్ ఆఫీస్ కి లేదా ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆఫీస్ ని సంప్రదించాలి. మనం పొందు పరిచే ప్రతి రహదారి సమస్యకు వాళ్ళు తప్పక జవాబు ఇస్తారు లేదా పరిష్కారం చూపిస్తారు. మీ ప్రాంతంలో రోడ్డు బాగోలేదనో, లేదా కొత్త రోడ్ వేయమనో ఆ ప్రాంత సర్పంచ్ /గ్రామ పెద్ద /మునిసిపల్ కౌన్సిలర్/ లోకల్ లో ఎన్నిక అయిన లీడర్ కి మీ ప్రాంతంలో ఉన్న కొందరు కలిసి ఒక అభ్యర్ధన పత్రం రాయాలి. రాసిన కోద్ది రోజులు వేచి చూసి అప్పటికి పని జరగకపోతే మీ ప్రాంత ఎమ్మెల్యేకి ప్రాంత వాసులు అంతా కలిసి అభ్యర్ధన పత్రం ఫోటోలతో సహా సమర్పించాలి. ఎప్పటికీ స్పందన లేకపోతే రాష్ట్ర ముఖ్యమంత్రికి వ్రాసి ఆ కాపీని పీడబ్ల్యూడీ లేదా రవాణా శాఖ మంత్రికి పంపాలి. ఇక్కడ మీరు గుర్తు ఉంచుకోవ్వాల్సింది ఏమిటి అంటే పైన చెప్పిన పనులు ఏవైన వ్యక్తిగతంగా చేయరాదు.. మీ ప్రాంత ప్రజలతో మాట్లాడి ఒక సంఘాన్ని ఏర్పాటు చేసుకొని మీ డిమాండ్ ని సంఘం లెటర్ హెడ్ పై విన్నవించాలి.

ఈ సందర్భాలలో ఏ ఒక్క నాయకునితో స్థానిక అధికారులతో కాని ఎటువంటి పరిస్థితిల్లో వ్యతిరేకించవద్దు. ఎట్టి పరిస్థితుల్లో ఒక్కడిగా ముందుకి సాగకుండా అందరితో కలిసి తక్కువ ప్రొఫైల్ తో ముందుకు వెళ్ళాలి. ఏ పని రాత్రికి రాత్రే జరగదు కాబట్టి వేచి చూడాలి. అలా ప్రభుత్వాన్ని ప్రాంతీయ నాయకులని లేదా ప్రభుత్వాన్ని నిలదీస్తే ఏమి జరుగుతుందో మనం చాల ఉదంతాలు చూసాము కూడా. రోడ్లు వేయడానికి కార్పొరేషన్ లేదా ప్రభుత్వ ఆమోదం తప్పని సరి కాబట్టి దీనికి ఎక్కువ సమయం పడుతుంది.

సంప్రదించాల్సిన చిరునామా :

ఆంధ్రప్రదేశ్ CM Mail ID : cm@ap.gov.in

ఆంధ్రప్రదేశ్ R&B Minster Mail ID : sankarnarayanamalagundla@gmail.com

ఆంధ్రప్రదేశ్ PWD కాంటాక్ట్స్ : https://aprdc.ap.gov.in/UI/keycontacts.aspx

ప్రభుత్వాలు మారుతున్న ప్రజల జీవన శైలిలో మార్పు మాత్రం శూన్యం లేదా అంతంత మాత్రం గానే ఉంది. రోడ్లు సదుపాయం కల్పించడం వలన ఉద్యోగ అవకాశాలు రావడమే కాక ఇంకొక ప్రాంతానికి వెళ్లి ఉద్యోగాలు చేసుకునే వెసులుబాటు కల్పించిన వారు అవుతారు. ఇప్పటకి రోడ్డు సదుపాయం లేక చాలా చోట్ల, అత్యవసర పరిస్థితిల్లో సైతం భుజాన మోసుకుని లేదా డోలి కట్టుకొని మోసుకుని పోవాల్సిన పరిస్థితులు మనం చూస్తూనే ఉన్నాము. కొన్ని చోట్ల అయితే ప్రభుత్వాలకి విన్నపాలు పెట్టుకుని విసుగు వేసారి ఏమి చేయలేని పరిస్థితుల్లో సొంత డబ్బులు చందాగా వేసుకొని రోడ్లు వేయించుకోవడం మనం ఆంధ్రప్రదేశ్ లో మాత్రమే చూస్తూనే ఉన్నాము.

ప్రజలు ఎన్నుకునే ప్రభుత్వాలు ప్రజలకి జవాబుదారీగా కూడా వ్యవహరించాలి. అవసరం లేని వాటికి డబ్బులు తగలబెట్టి ప్రజల్ని సోమరిపోతుల్ని చేసే దానికంటే నాలుగు తరాలకి ఉపయోగ పడే పనుల పైన దృష్టి పెట్టడం మంచిది. వివిధ రకాల పన్నుల పేరుతో మన దగ్గర నుండి డబ్బులు వసూలు చేస్తున్న ప్రభుత్వం కనీస సౌకర్యాలు అందించడం లేదా అందించాలని కోరుకోవడం మన హక్కు.

#Written By
నాని
ట్విట్టర్ ఐడి : @Thanos_Tweetss

# గంజాయి సాగును ఆపాలని నిరసన వ్యక్తం




**విశాఖపట్నం ( జనస్వరం )** : జనసేన పార్టీ నాయకులు ధర్మేంద్ర ఆధ్వర్యంలో గంజాయి నిర్మూలన మీద అనేక కార్యక్రమాలు నిర్వహించడంలో భాగంగా G.V.M.C గాంధీ విగ్రహం నుంచి జగదాంబ కూడలి వరకు ప్రజలకు అవగాహన ర్యాలీ చేయడం జరిగింది. ధర్మేంద్ర మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులకు మా విన్నపం ఏంటంటే మీ పిల్లలపై ఒక కన్నేసి ఉంచండి. గంజాయి ముఠా యొక్క వ్యాపారానికి ముఖ్య టార్గెట్ యువతీ, యువకులు. కాబట్టి వాళ్ళ వలలో మన పిల్లలు పడకుండా మనకి మనమే కాపాడుకోవాలని అన్నారు. బాధ్యతగా వ్యవహరిస్తూ గంజాయిని తరిమికొడదామని పిలుపునిచ్చారు. విశాఖ ఏజెన్సీ ప్రాంతంలో దాదాపు పాతిక వేల ఎకరాల్లో గంజాయి సాగు జరుగుతుందన్న సంగతి ప్రభుత్వ అధికారులకు, పాలక పక్ష నాయకులకు తెలియదంటారా? అని ఆగ్రహించారు. సరిహద్దు కూడా లేని ఆంధ్రా నుంచి గంజాయి మా రాష్ట్రానికి రవాణా అవుతోందంటే ఖచ్చితంగా ఇది ఆంధ్రా అధికార యంత్రాంగం వైఫల్యమే అని అన్నారు.

## బూతు స్థాయిలో జనం కోసం జనసేన



**కార్వేటి నగరం ( జనస్వరం )** : మండల కేంద్రంలో జనసేన పార్టీ మండల కమీటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జనసేన పార్టీ నియోజకవర్గం ఇంచార్జి Dr యుగంధర్ పొన్న మాట్లాడుతూ ఉన్నతమైన వ్యక్తులు తోనే వ్యవస్థలో ఉన్నతమైన మార్పులు వస్తాయి. ఆ ఉన్నతమైన వ్యక్తి పవన్ కళ్యాణ్, ఆ ఉన్నత మైన వ్యవస్థ జనసన పార్టీ అని ఉద్ఘోదించారు. మన పరివారం ఎంత పెద్దదైతే అంత గొప్ప విజయాలు మన సొంతం అవుతాయని తెలియజేసారు. గుండె ధైర్యం అంటే జిమ్ కి వెళ్తే వచ్చేది కాదు, సమస్యల్లో ఉన్న ప్రజలకు అండగా నిలబడి ఆ సమస్య పరిష్కరిస్తే వచ్చేదని తెలిపారు. పవన్ కళ్యాణ్ ఓట్లు నోట్లు అధికార వ్యామోహంతో రాజకీయాల్లోకి రాలేదు, యువశక్తిని రాజకీయశక్తిగా మార్చడానికి వచ్చారని తెలియజేసారు. సమాజంలో మార్పు రావాలంటే తుపాకులు, కత్తులు పట్టుకొని యుద్ధం చేయటం కాదు. ప్రతి ఒక్కరు బలంగా నిలబడి అభిప్రాయం చెప్పాలని ఉద్ఘాటించారు. రాజకీయాల్లో మార్పు తీసుకు రావాలంటే బలమైన సంకల్ప బలం ఉండాలని తెలిపారు. రాజకీయాల్లో రాణించాలంటే నాయకులకు కార్యకర్తలకు ఓపిక సహనం చాలా అవసరమని, అవమానాలకు ఎదురొడ్డి నిలబడాలని తెలిపారు. కులం పేరు చెప్పి వ్యక్తులు లాభపడ్డారు తప్ప... కులాలు బాగుపడలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ముందస్తు ఎన్నికలు ఎప్పుడు జరిగినా కాబోయే ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మాత్రమేనని తెలిపారు. బుధవారం నుండి బూతు స్థాయిలో జనంకోసం జనసేన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు శోభన్ బాబు, గౌరవ అధ్యక్షులు భాను చందర్ రెడ్డి, అన్నామలై ఉపాధ్యక్షులు విజయ్,సెల్వి, సురేష్ రెడ్డి, లోకేష్ రాయల్, ప్రధాన కార్యదర్శి లు వెంకటేష్, నరేష్, జిల్లా సంయుక్త కార్యదర్శి రాఘవ, కార్యదర్శులు గురు మూర్తి, సంయుక్త కార్యదర్శులు భాస్కర్, రూపేష్, రుకేష్, భాస్కర్, యుగంధర్ రెడ్డి జనసైనికులు పాల్గొన్నారు.

## గ్రామల అభివృద్ధి కోసం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చాలి




**కర్నూలు ( జనస్వరం )** : గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సత్వరమే పరిష్కరించాలని మండల కేంద్రమైన గోనెగండ్లలో జనంలోకి జనసేన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జి రేఖగౌడ్ పిలుపు మేరకు జనసేన పార్టీ నాయకులు గానిగ బాషా, ఖాసీం సాహెబ్ ఆధ్వర్యంలో గోనెగండ్లలో సమస్యలు నెలకొన్న పలు విధుల్లో పర్యటించి ప్రజలు ఎదుర్కొంటున్నా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎక్కడికి వెళ్లినా త్రాగునీటి, డ్రైనేజి, సమస్యలు అధికంగా ఉన్నాయని, ఎన్నికల్లో ఎన్నో హామీలు గుప్పించి హడావిడి చేసిన నాయకులు గెలిచిన తరువాత తమ కార్యాలయాలకే పరిమితం కావడం సిగ్గుచేటన్నారు, ప్రజలకు న్యాయం చేయలేని పదవులు ఎందుకని వారి పదవులకు రాజీనామాచేసి ప్రజల్లోకి వచ్చి ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు, అనారోగ్యాల భారిన పడితే సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించే 30 పడకల వైద్యశాలలో రోగులకు డాక్టర్లు అందుబాటులో ఉండరని ఇప్పటికైనా గ్రామలలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం పాలకులు, ప్రభుత్వ యంత్రాంగం కృషి చేయాలన్నారు.

## మద్యపాన నిషేధం కాస్తా జనాభా నియంత్రణ అయింది

### - నెల్లూరు జనసేన నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి

**నెల్లూరు సిటీ ( జనస్వరం )** : నియోజకవర్గంలో జనసేన పార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న పవనన్న ప్రజాబాట కార్యక్రమం 55వ రోజున 39వ డివిజన్ చమ్మండి వారి తోట ప్రాంతంలో జరిగింది. ప్రతి ఇంటికి వెళ్లి ప్రతి కుటుంబాన్ని పలకరించిన కేతంరెడ్డికి పలువురు తమ సమస్యలను విన్నవించారు. సావధానంగా ప్రతి ఒక్కరి సమస్యను విన్న కేతంరెడ్డి ఆ సమస్యల పరిష్కారానికి తమ వంతు పోరాటం చేస్తామని ప్రజలకు భరోసా కల్పించారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి దృష్టికి పలువురు మహిళలు మద్యపాన నిషేధం అంటూ ఓట్లు వేయించుకున్న జగన్, అధికారంలోకి వచ్చాక అడ్డగోలు అమ్మకాలు ఎలా చేస్తున్నారో, రేట్లు పెంచేసి పిచ్చి మద్యాన్ని ఎలా అందిస్తున్నారో వివరించారు. పలు ఇళ్ళలో ఈ మద్యం మహమ్మారి వల్ల రూపాయి కూడా మిగలట్లేదని తమ జీవితాలు నాశనం అవుతున్నాయని వాపోయారు. ఈ పిచ్చి మద్యాన్ని త్రాగి 21 ఏళ్ళ తన బిడ్డ మరణించాడని ఓ తల్లి కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఎదుట కన్నీటి పర్యంతం అయింది. కేతంరెడ్డి వినోద్ రెడ్డి స్పందిస్తూ మద్యనిషేధం అంటూ పాదయాత్రలో ప్రతి ఊరిలో ప్రసంగాలు ఊదరగొట్టిన జగన్ రెడ్డి గారు నేడు మాట తప్పి ప్రజల నమ్మకాన్ని వమ్ము చేసి ప్రతి ప్రాంతంలో ప్రభుత్వ మద్యం దుకాణాలను, ఎలైట్ మద్యం దుకాణాలను ఏర్పాటు చేస్తున్నారని అన్నారు. గతంలో 60 రూపాయలు ఉండే చీప్ లిక్కర్ ను నేడు 260 రూపాయలకు అమ్ముతున్నారని, ఆ చీప్ లిక్కర్ కూడా విషతుల్యంగా ఉండే పిచ్చి మద్యం అని ఆరోపించారు. ఈ మద్యం త్రాగిన వారిలో



అనేకమందికి ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని, రాత్రికి రాత్రి గుండె పట్టేసి చనిపోయే వారు ఎక్కువవుతున్నారని, అవన్నీ గుండె నొప్పి మరణాలు కాదని, జగనన్న పిచ్చి మద్యం మరణాలు అని, వైసీపీ ప్రభుత్వ మద్యనిషేధం కాస్తా ఇప్పుడు జనాభా నియంత్రణ అయిందని కేతంరెడ్డి ఆరోపించారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నారీస్వరం

### రోడ్ల నిర్లక్షత - అసమర్ధ వైసీపీ ప్రభుత్వం

ప్రాంతాలను కలిపే వారధులు, అభివృద్ధికి సంకేతాలు, రవాణా వ్యవస్థలో ముఖ్య భూమిక పోషించేవి రహదారులు. గ్రామ స్థాయి నుండి పట్టణ ప్రాంతాల వరకు వివిధ రకాలుగా రోడ్డు సౌకర్యం ఉంటుంది. జనం ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి వెళ్లేందుకు సాధారణంగా రోడ్డు ప్రయాణమే చేస్తుంటారు. సాధారణ రోడ్ల నుండి జాతీయ రహదారుల వరకు ప్రజలకి కావాల్సింది సౌకర్య వంతమైన ప్రయాణం. రాష్ట్రాల పరిధిలో ఏ ప్రభుత్వం ఏర్పడిన రవాణా శాఖకు సంబంధించిన రోడ్లు మరియు భవన నిర్మాణ శాఖ ద్వారా రహదారుల నిర్మాణం, పునర్నిర్మాణం, మరమ్మత్తులు జరుగుతాయి ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంలో టెండర్లు జరిపి కాంట్రాక్టర్లకు అప్పగించటం ద్వారా ప్రభుత్వ అజమాయిషీతో పని పూర్తి చేసిన తర్వాత బిల్లులు చెల్లిస్తారు ప్రత్యేక వ్యవస్థ ఉండి కూడా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి విభజన ద్వారా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంతో పోల్చుకుంటే అభివృద్ధిలో వెనుకబడి ఉంది ఆంధ్రప్రదేశ్. రహదారుల విషయం అయితే పాలకుల నిర్లక్ష్యం ప్రస్ఫుటంగా కనిపిస్తుంది. రవాణా వ్యవస్థలో ముఖ్యమైన రోడ్లు అస్తవ్యస్తంగా మారిపోయాయి.

ప్రయాణం అంటే ప్రమాదకరంగా, భయానకంగా మారిపోయింది, రాత్రి ప్రయాణాలైతే ఎప్పుడు రక్తసిక్తంగా మారుతాయో ఊహించలేము, ప్రమాదాల వల్ల గాయాలు అవుతున్నాయి, ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. ఎన్నో విషాదాలు జరుగుతున్నా, ప్రమాదాలు ప్రజల ప్రాణాలను ఉసురు పోసుకుంటున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. రాష్ట్రంలో రవాణ వ్యవస్థ ఇలాంటి దయనీయ స్థితిలో ఎప్పుడూ లేదు. ప్రయాణంలో 'పదనిసలు' అని సరదాకి చెప్పుకునే సామెతను నిజం చేస్తోంది ఈ ప్రభుత్వం. రహదారుల నిర్మాణం జరిగినప్పటి నుండి నిర్వహణకు ప్రత్యేక విభాగం ఉంటుంది. ఎక్కడ ఇబ్బంది ఏర్పడినా వెంటనే సరిచేసే వర్క్ ఛార్జ్ సిబ్బంది ఉండి పర్యవేక్షిస్తూ మరమ్మత్తులు చేసేవారు ఆ విధానానికి నిధులు కేటాయించకుండా రద్దు చేసేశారు. ఆ విభాగమే లేకపోవడం పర్యవేక్షణ జరగక పోవడం వల్ల ఒకసారి ఏర్పడిన గుంతలు గొయ్యిలుగా మారుతున్నాయి. రహదారులు ఛిద్రమైన ప్రజలు చేసే ప్రయాణాలలో భద్రత లోపించింది. ప్రయాణాన్ని దుర్భరంగా మార్చేస్తున్న రోడ్లు ఆంధ్రప్రదేశ్ అంతటా సగానికి పైగా ఉన్నాయి. ఎన్నో వినతులు ఇస్తే తప్ప కొద్దిపాటి మరమ్మత్తులు చేయలేని పరిస్థితి, సరి చేసేందుకు కాంట్రాక్టర్లకు ఇచ్చినా పర్యవేక్షణ లేక తూతూ మంత్రంగా వేసి చేతులు దులుపుకుంటున్నారు, ఎప్పుడో ఇచ్చే బిల్లులకు, వస్తాయో రావో తెలియని బిల్లుల కోసం ఎవరు మాత్రం ఆసక్తి చూపిస్తారు. ఆదాయం కోసం పని చేసే కాంట్రాక్టర్లు లాభం మాత్రమే చూసుకుంటారు అది వాళ్ల తప్పు కాదు. విస్తీర్ణం ఎక్కువ ఉన్న, జనాభా 4.50 కోట్లకు మించి ఉన్న రాష్ట్రంలో రహదారుల అభివృద్ధి లేదు. చెప్పుకోవడానికే లెక్కల్లో చేశామని చెపుతున్న కాకి లెక్కలు వేల కోట్ల రూపాయల ఖర్చు చూపిస్తున్నాయి తప్ప, వేసిన రహదారులను కానీ పునర్నిర్మాణం చేసిన దారులను కానీ కాగితాల్లో చూసుకోవాల్సిందే. "ప్రచారం మెండు - పనులు పెండింగు" ఈ ప్రభుత్వం తీరు. పైగా జాతీయ రహదారులను చూపించి తాము చేసిన అభివృద్ధి అని డప్పు కొట్టుకుంటున్నారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రహదారులన్నీ కలిపి 53,403 కి.మీ పొడవుగా 2018 లో లెక్కించారు అందులో జాతీయ రహదారులు 6,401 కి.మీ.పొడవు, రాష్ట్ర రహదారులు 14,722 కి.మీ. పొడవు, జిల్లా రహదారులు 32,280 కి.మీ. పొడవు ఉన్నాయి. ఇంత పెద్ద రవాణా వ్యవస్థలో రహదారుల నిర్వహణకు సమన్వయం చేసుకోవలసిన శాఖల పనితీరు లోపం వల్ల జరగవలసిన పనులు సమయానికి జరగటం లేదు. కాలపరిమితిని బట్టి చేయాల్సిన నిర్వహణ కొరకు, మరమ్మతులకు నిధులు కేటాయించడం లేదు నిర్వహణ లేమి వల్ల గోతులు ఏర్పడి రహదారులన్నీ జీర్ణావస్థకు చేరుకొని కొత్తగా రహదారులు వేయాల్సిన పరిస్థితి. దాదాపు 30 వేల కి. మీ విస్తరించిన రహదారులన్నీ మూడేళ్ళుగా పట్టించుకోనే వ్యవస్థ లేక ప్రయాణించటానికి వీలు లేనంత గోతులతో దుర్భరంగా మారిపోయాయి.

- టీం నారీస్వరం

# జనసేన గురించి ఆలోచించండి... ఆశీర్వదించండి

(మొదటిపేజీ తరువాయి)

వినోబాభావే లాంటి మహానుభావులు పాదయాత్రలు చేశారు. ఇప్పుడు చేసినవాళ్ళు వారితో పోల్చుకుని గెలిచి.. ఆ తర్వాత కాలు కింద పెట్టడం పూర్తిగా మానేశారు. హెలికాప్టర్లు, విమానాల్లోనే తిరుగుతున్నారు. ప్రజల మధ్య కనీసం తిరిగితే వారి బాధలు అయినా తెలుస్తాయి. కాబట్టి పాదయాత్రలు చేసినవారంతా మహానుభావులు అయిపోరు.

**నాకు సిమెంట్ ఫ్యాక్టరీలు... లక్ష కోట్ల ఆస్తులు లేవు**

చైతన్యానికి గోదావరి జిల్లాలు ప్రతీక. రాష్ట్ర భవిష్యత్తును దేశ నిర్దేశం చేసే శక్తి గోదావరి జిల్లాలకు ఉంది. ఇక్కడి నుంచి మొదలయ్యే మార్పు పులివెందులను తాకాలి. ఆ ప్రాంతాన్ని కూడా మార్పులోకి తీసుకురావాలి. ఒకసారి మోసం చేయటానికి అలవాటు పడిన వ్యక్తులు మళ్ళీ ఎన్నికల సమయంలో ముద్దుల మామయ్య వస్తున్నాడు, అన్న వస్తున్నాడు అంటూ మళ్లీ మన దగ్గరికి వస్తారు. జనం ఎవరి వైపు నిలబడతారో నిర్ణయించుకోండి.

**ఒకసారి ఓటు వేసిన పాపానికి కొన్ని దశాబ్దాలు**

అప్పులు కట్టుకునే పరిస్థితికి తీసుకువచ్చారు. మళ్ళీ అలాంటి తప్పు జరగకూడదు. వైసీపీ అధినేతలా సిమెంట్ ఫ్యాక్టరీలు, పరిశ్రమలు, లక్ష కోట్ల ఆస్తులు నాకు లేవు. కానీ తోటి వాడు ఇబ్బందుల్లో ఉంటే సహాయం చేయాలనే గుణం ఉంది. జనసేన అదే సిద్ధాంతంతో ముందుకు వెళుతుంది. దీనిలో ఎలాంటి మార్పు ఉండబోదు. మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తిని తీసుకోవడం అంటే ప్రజలకు మాయ మాటలు చెప్పి, బుగ్గలు నిమిరి, ముద్దులు పెట్టడం కాదు. ఆయన స్ఫూర్తిని, ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలి. దేశ ప్రజలకు ఎంత మేలు చేయాలి... ఏం చేయాలి అన్నది రాజ్యాంగ రచన ద్వారా అంబేద్కర్ దేశ ప్రజలకు అందించారు. ప్రజలకు మేలు చేయడం అంటే అది. మాయ మాటలు, మోసపు మాటలు చెప్పడం కాదు. వైసీపీ శాసనమండలి సభ్యుడు దళిత డ్రైవర్‌ను కిరాతకంగా చంపితే నిందితున్ని రక్షించడం కాదు. భారతదేశంలో ప్రతి వ్యక్తి అంబేద్కర్ రాసిన రాజ్యాంగానికి కట్టుబడి పని చేయాలి. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కూడా మొదటిసారి. పోటీ చేసిన ఎన్నికల్లో ఓడిపోయారు. ఏ ప్రజల కోసం అయితే ఆయన పని చేయాలనుకున్నారో, జీవితం త్యాగం చేయాలనుకున్నారో ఆ ప్రజల చేతిలోనే ఆయన ఓటమి పాలయ్యారు. అయినా ఆయన ప్రయాణం ఆగలేదు. రాజకీయ ప్రయోజనాలకు అంబేద్కర్ పేరును జనసేన ఎప్పటికీ వాడదు.

**ఎన్టీఆర్, సత్యసాయి పేర్లు పెట్టినప్పుడే పెట్టాల్సింది కదా?**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేరును వివాదం చేసి లబ్ది పొందాలని అధికార పార్టీ చేసిన కుట్ర కోనమే కోనసీమ అల్లర్లు. అధికార పార్టీకి ఆ ఉద్దేశం లేకపోతే ఎన్టీఆర్, సత్య సాయి పేర్లను ఆయా జిల్లాలకు పెట్టినప్పుడే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేరును కోనసీమ జిల్లాకు పెట్టి ఉండాలి. అలా కాదంటే కచ్చితంగా వైసీపీ ప్రభుత్వానికి అంబేద్కర్ పేరును వివాదం చేసి, ఇతరులను ఇరికించే కుట్ర చేయదానికి ఇదంతా చేసినట్లు స్పష్టంగా అర్థం అవుతుంది. అందుకే అల్లర్లలో పూర్తిగా కాలిపోయిన మంత్రి ఇంటికి గాని, ఎమ్మెల్యే ఇంటికి గానీ ముఖ్యమంత్రి వెళ్ళలేదు. మరి అంత ప్రేమ ఉంటే వారిని ఎందుకు పరామర్శించలేదు.?. జాతి నాయకులను మనస్ఫూర్తిగా గౌరవిస్తాం, జాతీయ నాయకులను భవిష్యత్తులోనూ కులం, మతం చూడకుండా గౌరవించుకుంటామని మండపేట సభ సాక్షిగా జనసేన తీర్మానం చేస్తోంది.

**పోరాడే దమ్ము లేకపోతే అరాచకవాదమే రాజ్యమేలుతుంది**

అన్యాయాన్ని ఎదుర్కొనే గొంతు లేకపోతే, అక్రమాన్ని ఎదుర్కొనే దమ్ము లేకపోతే అరాచకవాదమే రాజ్యమేలుతుంది. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్లో జరుగుతుంది ఇదే. కచ్చితంగా అన్యాయం జరిగితే ప్రశ్నించండి. బలంగా పోరాడండి. ఎంతమంది మీద కేసులు పెడతారు? వందలు, వేలు, లక్షల్లో అరెస్టులు చేస్తారా. చేయనివ్వండి! శ్రీలంక లాంటి దేశంలోనే ప్రధాని ప్రజల ఆగ్రహానికి గురై వేరే దేశం పారిపోవలసిన పరిస్థితి ఏర్పడింది. ప్రజాస్వామ్య దేశం మనది. ప్రజల ఆగ్రహానికి ఏ నాయకుడైనా తలవంచాల్సిందే. ప్రజా వ్యతిరేక విధానాలతో ముందుకు వెళుతున్న వైసీపీ ప్రభుత్వంపై ఖచ్చితంగా గొంతు ఎత్తాల్సిన సమయం వచ్చింది. దానిని ప్రతి ఒక్కరం అంది పుచ్చుకుందాం ఐక్యంగా ముందుకు వెళదాం. ఏ నాయకుడు తప్పు చేసిన చొక్కా పట్టుకొని నిలదీస్ ధైర్యం ఉండాలి. రేపు పొద్దున్న జనస్న ప్రభుత్వం ఏర్పడినా, ప్రతినిధులను అలా అడిగేలా మా జవాబు దారితనం ఉంటుంది. కలల ఖనిజాలతో ఉన్న కొండలను పిండి చేసే యువత మన ఆస్తి, పదిమందికి ఉపాధి కల్పించే యువతరం వచ్చేలా కచ్చితంగా జనసేన పార్టీ ఒక ప్రణాళికాయుతంగా ముందుకు వెళుతుంది. కచ్చితంగా నా ఒక్కడితోనే మార్పు సాధ్యమైపోతుంది అద్భుతాలు జరుగుతాయి అనుకోవద్దు. మంచి భావాలు ఉన్న సమూహాన్ని గెలిపించుకుంటేనే ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు ఉంటుంది. కచ్చితంగా ఆంధ్రప్రదేశ్ కు వైసీపీ హానికరం. జనసేన పార్టీ బలమైన ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తుకు దిశా నిర్దేశం చేస్తుంది.

**పంచాయతీలను పూర్తిగా బలోపేతం చేస్తాం**

వైసీపీ ప్రభుత్వం స్థానిక సంస్థలను పూర్తిగా నిర్వీర్యం చేస్తుంది. పంచాయతీల నిధులను అక్రమ పద్ధతిలో మళ్లిస్తోంది. ప్రభుత్వ అవసరాలకు పంచాయతీ నిధులను వాడుకుంటున్నారు. గ్రామపంచాయతీలు పూర్తిగా నిర్వీర్యం అయ్యే పరిస్థితి కొన్ని చోట్ల కనిపిస్తోంది. పంచాయతీల నిర్వహణకు సైతం దేహి అని అడుక్కునే పరిస్థితి వచ్చింది అంటే సర్కారు ఎన్ని దారుణాలకు ఒడిగడుతుందో అర్థం చేసుకోవచ్చు. 15వ ఆర్థిక సంఘం నిధులను సైతం పక్క దారి పట్టించారు. గాంధీజీ కలలు కన్న స్థానిక సంస్థల బలోపేతం ఆశయాలను, కలలను పూర్తిస్థాయిలో నెరవేర్చేలా జనసేన పాలన ఉంటుంది. లోకల్ బాడీస్ బలోపేతం మీద పూర్తి స్థాయిలో దృష్టి పెడతాం.

**రాబోయే ఎన్నికలకు సిద్ధంగా ఉన్నాం**

ఎన్నికలు ఎప్పుడు వచ్చిన దీటుగా ఎదుర్కొనేందుకు జనసేన పార్టీ సిద్ధంగా ఉంది. పోరాటాన్ని నమ్ముకుని ముందుకు వెళుతున్న వాళ్ళం. మార్పు కోసం ఆరాటపడుతున్న వాళ్ళం. 2019లో ఒకసారి చేసిన తప్పుకి రాష్ట్ర ప్రజలు ఎంతగానో బాధపడుతున్నారు. ఎన్నికల్లో కచ్చితంగా తెలుగు రాష్ట్రాల్లో జనసేన జెండా ఎగురవేయడం ఖాయం. దీనికి ప్రతి ఒక్క నాయకుడు జనసైనికుడు బలంగా పనిచేయాలి. ఎన్నికల ముందు పాదయాత్రలో అక్కలు, చెల్లెలు అంటూ ముద్దులు పెట్టిన ముఖ్యమంత్రి – అధికారంలోకి వచ్చిన తర్వాత గర్భిణీలను సైతం అంగన్వాడీ కేంద్రాలకు వచ్చి పౌష్టికాహారం తీసుకోవాలని ఆదేశిస్తుంది. బడుల విలీనం పేరుతో విద్యా వ్యవస్థను అస్తవ్యస్తం చేసి సైతం రోడ్డు మీదకు తెచ్చారు. కిలోమీటర్ల మేర నడిచి వెళ్లాల్సిన పరిస్థితి పిల్లలకు తీసుకువచ్చారు. ప్రజా వ్యతిరేక పాలసీలు చేస్తున్న ప్రభుత్వం తీరును ప్రజలంతా గమనిస్తున్నారు.

**గోదావరి వరద ప్రాంతాల్లో సహాయం చేయండి.**

కరోనా సమయంలో విస్తృతంగా ప్రజలకు జనసేన పార్టీ సేవలు అందించింది. ఆ ఆపద వచ్చిన ప్రజలకు సహాయం చేసేందుకు జనసైనికులు, నాయకులు సిద్ధంగా ఉంటారు. విదేశాల్లో ఉన్న వారిని సైతం కరోనా సమయంలో ప్రత్యేక విమానాలు పంపి స్వస్థలాలకు తీసుకువచ్చిన ఘనత జనసేన పార్టీకి ఉంది. ప్రస్తుతం గోదావరికి వరదల నేపథ్యంలో చాలా లంక గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గోదావరి వరద బాధితులకు జనసేన పార్టీ నాయకులు, జనసైనికులు సహాయం చేయాలని కోరుతున్నాను. ముంపు బాధిత ప్రాంతాల్లో పర్యటించి సహాయం కోసం ఎదురుచూసే వారికి సహాయం చేయండి.

**పోలీసు సిబ్బంది వ్యవస్థ కోసం పని చేయండి**

పోలీసులు కేవలం రాజకీయ పార్టీ కోసమో వ్యక్తుల కోసమో పనిచేయడం కాదు. వ్యవస్థను నిలబెట్టేందుకు పని చేయాలి. ప్రతిసారి జనసేన పార్టీని ఇబ్బంది పెట్టడానికి ఈ ప్రభుత్వం శతవిధాలా ప్రయత్నిస్తోంది. వైసీపీ వాళ్ళకు నోరు, చెయ్యి లేస్తే – మాకూ నోరు, చెయ్యి లేస్తాయి. 99 సార్లు భరిస్తాం సహిస్తాం.. 100 వ సారి మాత్రం తాట తీసి కింద కూర్చోబెడతాం. తెలుగు ప్రజల ఐక్యత ప్రధాన ధ్యేయంగా జనసేన పార్టీ ముందుకు వెళుతుంది. వైసీపీకి మరోసారి అవకాశం ఇస్తే రాష్ట్ర భవిష్యత్తు పూర్తిగా నాశనం అయినట్లే.

జనసేన బాధ్యతాయుతమైన పాలన అందిస్తుంది. జనసేన పార్టీ జనవాణి కార్యక్రమం చేపట్టిన తరవాత కానీ ముఖ్యమంత్రికి ప్రజాదర్బార్ గుర్తుకు రాలేదు. బలమైన ప్రతిపక్షం ఉంటే అలా ఉంటుందని నిరూపించాం" అని పవన్ కళ్యాణ్ చెప్పారు.

# ముఖ్యమంత్రి అసత్యాలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు

(మొదటిపేజీ తరువాయి)

రచ్చబండ కార్య క్రమం నిర్వహించారు. జిల్లావ్యాప్తం గా ఆత్మహత్యలకు పాల్పడ్డ 53 మంది కౌలు రైతు కుటుంబాలకు పవన్ కళ్యాణ్ రూ.లక్ష చొప్పున ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో పార్టీ పీఏసీ సభ్యులు కొణిదెల నాగబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ 'వైసీపీ అధికారంలోకి వచ్చాక రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 3వేల మంది కౌలు రైతు లు ఆత్మహత్యలు చేసుకున్నారు. అన్నపూర్ణలాంటి తూర్పు గోదావరి జిల్లాలోనే దాదాపు 53 మంది బలవన్మరణాలకు పాల్పడ్డారు. దీనికి సంబంధించి ఆధారాలు జనసేన పార్టీ దగ్గర ఉన్నాయి.

రైతు స్వరాజ్య వేదిక ఇచ్చిన నివేదిక, సమాచార హక్కు –చట్టం ద్వారా నూ పార్టీ నాయకులు సేకరించిన వివరాలు ఆధారంగానే మేము మాట్లాడుతున్నాం.

మేము చెబుతున్న లెక్కల్లో తప్పులు ఉంటే ఆత్మ హత్యలకు పాల్పడ్డ కౌలు రైతు కుటుంబాలు వేదిక పైనే ఉన్నాయి. ముఖ్యమంత్రికి దమ్ముంటే వీరిలో ఎవరూ కౌలు రైతు కుటుంబం కాదని నిరూపించ గలరా? కౌలు రైతు మరణాలపై స్థానిక పోలీస్ స్టేషన్లలో ఎఫ్ఐఆర్ నమోదయ్యింది, గ్రామస్తులు ధ్రువీకరించారు. అయినా వీళ్లకు సీసీఆర్సీ కార్డు లేదు, పట్టాదారు పాస్ పుస్తకం లేదని ముఖ్య మంత్రి నష్టపరిహారం ఇవ్వకుండా నిలిపివేశారు.

**హడావుడిగా నష్టపరిహారం ఇస్తున్నారు.**

మండపేటలో పవన్ కళ్యాణ్ పర్యటిస్తున్నారని తెలిసి ఈ నియోజకవర్గంలో ఒక పెద్ద మనిషి రాత్రికి రాత్రే రోడ్డు మరమ్మతులు చేయించడం వాస్తవం కాదా? రెండేళ్లుగా కాళ్ళు అరిగేలా తిరిగినా రాని నష్టపరిహారం శనివారం పవన్ కళ్యాణ్ వస్తున్నారని తెలిసి నాలుగు రోజుల క్రితం నలుగురు కౌలు రైతు కుటుంబాలకు రూ.7 లక్షల చొప్పున ఇవ్వడం వాస్తవం కాదా? అన్నంపెట్టే రైతన్నకు ఆదుకోవాలనే సదుద్దేశంతో జనసేన పార్టీ కౌలు రైతు భరోసా యాత్ర చేపట్టింది తప్ప... ఇందులో ఎటువంటి రాజకీయ దురుద్దేశం లేదు, ఆత్మహత్యకు పాల్పడ్డ కౌలు రైతు కుటుంబాల దీనస్థితి చూసి వారిని ఆదుకోవాలని పవన్ కళ్యాణ్ ముందుకొచ్చి... ప్రతి కుటుంబానికి రూ.లక్ష చొప్పున ఆర్థిక సాయం అందిస్తున్నారు. ఇందుకోసం ఆయన సొంతసొమ్ము రూ.5 కోట్లు విరాళం ఇచ్చారు.

**వ్యవసాయానికి రూ. లక్షా 27 వేల కోట్లు ఖర్చు చేశారా?**

వైసీపీ అధికారంలోకి వచ్చిన ఈ మూడేళ్లలో వ్యవసాయం రంగంపై రూ.లక్షా 27వేల కోట్లు ఖర్చు చేశాం. ధాన్యం కొనుగోళ్లు కోసం రూ.45 వేల కోట్లు ఖర్చు చేశాం. ఆర్బీకేల ద్వారా రైతన్నల చేయి పట్టుకుని నడిపిస్తున్నాం అంటూ ముఖ్యమంత్రి మాట్లాడారు.

ఆయన నిజంగా వ్యవసాయ రంగంపై రూ. లక్షా 27వేల కోట్లు ఖర్చు చేసి ఉంటే ఇంతమంది కౌలు రైతులు ఎందుకు ఆత్మహత్యలు చేసుకుంటారు? కౌలు రైతు ఆత్మహత్యల్లో దేశంలోనే మన రాష్ట్రం ఎందుకు రెండో స్థానంలో ఉంటుందని ప్రశ్నించారు.

**హెలికాప్టర్ లో కాదు రోడ్లపై తిరగాలి**

గోదావరి ఉగ్రరూపం దాల్చడంతో చాలా వరకు లంక గ్రామాలు నీట మునిగాయి.

ముఖ్యమంత్రి తక్షణం స్పందించి వారికి ఆర్థికసాయం ప్రకటించాలి. హెలికాప్టర్లో ఏరియల్ సర్వే చేస్తే సరి పోదు... రోడ్లపై తిరిగి తీవ్రస్థాయిలో ప్రజలు పడు తున్న కష్టాలు తెలుసుకోవాలి. రాష్ట్రంలోని రోడ్ల దుస్థితిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేలా నిన్నటి నుం చి గుడ్ మార్నింగ్ సీఎం కార్యక్రమాన్ని ప్రతి ఒక్క జనసైనికుడు, వీర మహిళ అద్భుతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలి. అలాగే వాతావరణం సహకరించకపోయినా, పోలీసులు అడ్డుకున్నా ఇంతమంది. జనసైనికులు, వీరమహిళలు తరలిరావడం చాలా ఆనందం కలిగించింది. గోదావరి ఉప్పొంగినా లంక గ్రామాల నుంచి సైతం రావడం విశేషం" అన్నారు.

ఈ కార్యక్రమానికి మండపేట అసెంబ్లీ ఇంచార్జ్ వేగుళ్ళ లీలాకృష్ణ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షులు కందుల దుర్గేష్, పీఏసీ సభ్యులు పంతం నానాజీ, ముత్తా శశిధర్, పితాని బాలకృష్ణ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, కార్యక్రమాల నిర్వహణ కమిటీ రాష్ట్ర చైర్మన్ కళ్యాణం శివ శ్రీనివాస్, పార్టీ నేతలు మేడా గురుదత్ ప్రసాద్, శెట్టిబత్తుల రాజబాబు, బండారు శ్రీనివాస్, మర్రెడ్డి శ్రీనివాస్, మాకినీడు శేషుకుమారి, అత్తి సత్యనారాయణ, పాటంశెట్టి సూర్యచంద్ర, తుమ్మల రామస్వామి, పోలిశెట్టి చంద్రశేఖర్, వరుపుల తమ్మయ్యబాబు, సంగిశెట్టి, అశోక్, వై.శ్రీనివాస్, రాష్ట్ర, జిల్లా కార్యవర్గ సభ్యులు, వీరమహిళ విభాగ ప్రాంతీయ కో ఆర్డినేటర్లు, వివిధ విభాగాల సభ్యులు పాల్గొన్నారు.

(మొదటిపేజీ తరువాయి)

## గోతుల మధ్య రోడ్డును వెదుక్కోవల్సి వస్తోంది

కనీస మరమ్మతులకు నోచుకోలేక గుంతలమయంగా మారింది. మూడేళ్లుగా పట్టించుకోకపోవడంతో చాలా వరకు కొత్తగా రోడ్డు వేయాల్సిన పరిస్థితి ఉంది.

మరమ్మతులకే నిధులు లేక రోడ్లను గాలికొదిలేసిన ప్రభుత్వం,, కొత్త రోడ్లు వేయడం అంటే ప్రస్తుత రాష్ట్ర ఆర్థిక పరిస్థితులరీత్యా అసాధ్యమే. ఇప్పుడున్న పరిస్థితుల్లో రోడ్లు కనీస మరమ్మ తులు, ఒక లేయర్ వేసి కాస్త ప్రయాణానికి తగ్గ విధంగా చేయాలంటే దాదాపు రూ.7 వేల కోట్లు అవసరమని అంచనా.

8 వేల కిమీ రోడ్లు మెయింటినెన్స్ కోసం బ్యాంక్ ఆఫ్ బరోడా నుంచి రూ.2100 కోట్లు అప్పు తెచ్చారు.

వాటితో రిపేర్లు చేస్తున్నామని ప్రభుత్వం చెబుతోంది. అయితే ప్రభుత్వం నుంచి బిల్లులు రాకపోవడంతో కాంట్రాక్టర్లు పనులు చేయడం లేదు. రోడ్ల నిర్వహణ కోసం అని పెట్రో సెస్ వసూలు చేస్తున్నారు.

ఇది రూ.750 కోట్ల మేర ఏటా ప్రభుత్వానికి చేరుతుంది. ఈ నిధులు ఎక్కడికి వెళ్తున్నాయో ఎవరికి తెలియడం లేదు.

**నేను పాల్గొంటున్నా... మీరూ పాల్గొనండి**

అభివృద్ధి అంటే సంక్షేమ పథకాలు అమలు చేస్తే చాలు రోడ్లు అవసరం లేదు అనే ఆలోచన విధానంతో వైసీపీ ప్రభుత్వం ముందుకు వెళ్తుంది. రాష్ట్ర అభివృద్ధికి మౌలిక సదుపాయాలు ఎంత అవసరమో తెలియజేయడం కోసం #GoodMorningCMSir అనే డిజిటల్ క్యాంపెయిన్ స్టార్ట్ చేస్తున్నాం.

మీ ఊళ్ళో, మీ చుట్టు పక్కల రోడ్లు ఎంత దారుణంగా దెబ్బ తిన్నాయో.. ఆ రోడ్డు మీద వెళ్లేందుకు ఎంత ప్రయాస పడాల్సి వస్తోంది అనేది చెప్పే ఫోటోలు, వీడియోలు తీయండి.

వాటిని #GoodMorningCMSir హ్యాష్ ట్యాగ్‌తో సోషల్ మీడియాలో పోస్ట్ చేయండి. ప్రభుత్వ వైఫల్యాలను తెలియజేయండి.

ఈ డిజిటల్ క్యాంపెయిన్ లో నేను కూడా పాల్గొంటాను. మీరు కూడా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# జనసేన జెండా ఆవిష్కరణ మహోత్సవ కార్యక్రమము




**ఎచ్చర్ల ( జనస్వరం ) :** మండలంలోని భగీరథపురం మరియు ధర్మవరం గ్రామాల్లో జనసేన పార్టీ టీమ్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ మహోత్సవములు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మిరెడ్డి శివశంకర్ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ యొక్క ఆవశ్యకతను ప్రజలకు యువతకు వివరించారు. అలాగే ఎచ్చర్ల నియోజకవర్గ నాయకులు అర్జున్ భూపతి మాట్లాడుతూ జనసేన పార్టీనీ బలోపేతం చేయవలసిన ఆవశ్యకత ప్రతి ఒక్క జనసైనికుడు పైన, ప్రతి ఒక్క వీర మహిళలపైన ఉందని వివరించారు. పవన్ కళ్యాణ్ గారు చేస్తున్న తన సొంత ధనంతో చేస్తున్న ముఖ్య కార్యక్రమాలు కౌలు రైతులను ఆదుకునే విధానం గురించి ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. ప్రజల కష్టాలను ప్రస్తుతం జనవాణి కార్యక్రమం ద్వారా వారి యొక్క ఆవేదనలను, సమస్యలను సేకరిస్తున్న విధానం గురించి, పార్టీ మేనిఫెస్టో, సిద్ధాంతాల గురించి ధర్మవరం గ్రామంలో సభలో పాల్గొన్న వాళ్ళందరికీ కూడా వివరించడం జరిగింది. రానున్న రోజుల్లో ఇదేవిధంగా నియోజకవర్గం మొత్తం ప్రతి గ్రామంలో కూడా ఈ జెండా ఆవిష్కరణలు చేపట్టాలని జనసైనికులకు యువతకు అందరికీ కూడా ఈ సభ ద్వారా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎచ్చెర్ల మండల నాయకులు తమ్మినేని శ్రీనివాస్, ధర్మవరం జనసేన నాయకులు పాలిశెట్టి సురేష్, రణస్థలం మండల నాయకులు దన్నాన చిరంజీవి, లావేరు మండల నాయకులు బొంతు విజయ కృష్ణ, జి.సిగడాం మండల నాయకులు మీసాల రామకృష్ణ, రణస్థలం రెడ్డి భాస్కరరావు, దన్నాన సంతోష్, ఆరుముడి రాము, ఎచ్చెర్ల మండల నాయకులు సంతోష్, హేమ సుందర్, పిన్నింటి సురేష్,ధర్మవరం జనసైనికులు మరియు భగీరథపురం జనసైనికులు గ్రామ పెద్దలు యువత తదితరులు పాల్గొన్నారు.

## గూడు చెదిరిన అవ్వకు జనసైనికులు చేదోడు



**రాజోలు ( జనస్వరం ) :** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా మండల పరిధిలో గల చింతలపల్లి గ్రామంలో పూరి గుడిసె కూలిపోయి నిస్సహాయంగా ఎదురు చూస్తున్న వేమన సరస్వతి గారి ఇంటిపై కప్పును గణసాల రామరాజు గారు ఆర్థిక సహాయంతో బరకంతో కప్పి ఆ అవ్వకు అండగా నిలిచారు. రాజోలు వైస్ ఎంపీపీ ఇంటిపల్లి ఆనంద్ రాజు ఆధ్వర్యంలో తాత్కాలిక ఆవాశం ఏర్పాటు చేసిన చింతలపల్లి గ్రామ జన సైనికులు. ఈ కార్యక్రమంలో గానశాల బాలాజీ, కోళ్ల సత్తిబాబు, పిప్పల లక్ష్మణరావు, బల్ల శ్రీను, ఇంటిపల్లి నాని, గానశాల పెద్దిరాజు, గానశాల రాజారావు పాల్గొన్నారు. ఆపన్నులను ఆదుకోవటమే జనసేన పార్టీ ధ్యేయమని వైస్ ఎంపీపీ ఆనందరాజు జన సైనికుల సేవల పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## మత్స్యకారుల సమస్యలపై పోరాడుతున్న నెల్లూరు జనసేన నాయకులు



**నెల్లూరు ( జనస్వరం ) :** మత్స్యకారులు యొక్క సమస్యలను పరిష్కరించేందుకు జనసేన పార్టీ కృషి చేస్తుందని ఉమ్మడి నెల్లూరు జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షుడు తీగల చంద్రశేఖర్ తెలిపారు. వాకాడు మండలం తూపిలి పాలెం గ్రామంలో ఆయన పర్యటించి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. 50 మంది మత్స్యకారులు జనసేన పార్టీలో చేరారు. జనసేన పార్టీలో చేరిన వారికి చంద్రశేఖర్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. తిరుపతి జిల్లా, వాకాడు మండలం తూపిలి పాలెం పరిసర ప్రాంతాల్లో జనసేన పార్టీ నాయకులు పర్యటించి స్థానికుల నుండి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన మత్స్యకారులు ఏర్పాటుచేసిన సమావేశంలో చంద్రశేఖర్ మాట్లాడుతూ సముద్ర ముఖద్వారాలు పూడిపోయి ఉండడంతో సుమారు 14 గ్రామాల్లో ఉన్న మత్స్యకారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. పొరుగు రాష్ట్రం నుండి పెద్ద పెద్ద పడవల్లో వచ్చి సముద్రంలో చేపల వేట చేస్తుండడంతో స్థానికంగా ఉన్న మత్స్యకారులు ఇబ్బందులు పడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. ఇక్కడ స్థానికులు తెలిపిన సమస్యలను పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లి తద్వారా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి సమస్యల పరిష్కారానికి పని చేస్తామని హామీ ఇచ్చారు. మా పార్టీ అధినేత మత్స్యకారులకు అండగా నిలుస్తూ ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన జీవోను రద్దు చేయాలని పోరాటం కూడా చేశారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాపు నాయకులు మహేంద్ర, వెంకటేశ్వర్లు, జయరాం, లక్ష్మి మల్లీశ్వర్ రావు, కాపు నాయకులు మహేంద్ర, వెంకటేశ్వర్లు, జయరాం , వెంకటేశ్వర్లు, మోహన్, కోటి, చిట్టి, సుబ్రహ్మణ్యం, రాజేష్, నరేష్, సుకుమార్, నవీన్, హేమంత్, కిరణ్, మోహన్, కోటి, శంకర్ గ్రామస్తులు పాల్గొన్నారు .

## " మన సీతానగరం - మన జనసేన " ప్రారంభించిన జనసేన నాయకులు



**సీతానగరం ( జనస్వరం ) :** జనసేనపార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసే దిశగా సీతానగరం జనసేన టీం ఆధ్వర్యంలో "మన సీతానగరం -మన జనసేన " కార్యక్రమాన్ని ప్రారంభించారు. పెదభోగిల గ్రామంలో నిర్వహించి ప్రతి ఇంటిఇంటికి వెళ్లి ప్రభుత్వ వైఫల్యాల్ని తెలియచేస్తూ జనసేన సిద్ధాంతాల్ని, ఆశయాల్ని వివరించటం జరిగింది. సీతానగరం మండల నాయకులు అల్లు రమేష్ మాట్లడుతూ ప్రజల్లో జనసేన పార్టీ మీద సానుకూల స్పందన ఉందని, ప్రజా సమస్యల్ని అడిగి తెలుసుకున్నామని మరియు కొంతమంది స్వతహాగా వారి సమస్యల్ని పార్టీ కార్యాలయ దృష్టికి తీసుకువచ్చారని అన్నారు. ఈ గ్రామ సమస్యల్ని తొందర్లో ఎలా పరిష్కరించాలో మా ప్రణాళిక రూపకర్తలు, పార్వతీపురం నియోజకవర్గ నాయకులు పైల సత్యనారాయణ, రెడ్డి మణికంఠలతో చర్చించి పరిష్కారం అందిస్తామని హామీ ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్వతీపురం నియోజకవర్గ జనసేన నాయకులు అల్లు రమేష్, ఖాతా విశ్వేశ్వరరావు, గణేష్, రాజాన బాలు మరియు సీతానగరం నాయకులు సంతోష్, జై శంకర్, జై ప్రకాష్, జగదీష్, నాయుడు, శ్రావణ్, భాస్కర్, ప్రకాష్ మరియు జనసైనికులు పాల్గొన్నారు.

## శృంగవరపుకోట నియోజకవర్గ జనసైనికుల ఆత్మీయ సమావేశం



**శృంగవరపుకోట ( జనస్వరం ) :** నియోజకవర్గ జనసేనపార్టీ నాయకుడు వబ్బిన సత్యనారాయణ ఆద్వర్యంలో మఖ్య నాయకులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. నియోజకవర్గ పరిధిలో గల మండలంలో గల గ్రామాల్లోకి జనంలోకి జనసేన అనే కార్యక్రమం నిర్వాహించాలని జనసైనికులు నిశ్చయించుకున్నారు. ఈ సమావేశం మఖ్య ఉద్దేశం జనంలో జనసేన కార్యక్రమంలో భాగంగా పార్టీ సిద్దాంతాలు వివరణ, ప్రజలు సమస్యలు తెలుసుకుని పరిష్కారం చేయుట అని అన్నారు. జనసేన పార్టీ కీ ఓటు వేయడం వలన కలిగే ప్రయోజనాలు, గ్రామాల్లో కొత్త నాయకులు తయారు చేయడం పార్టీ మనుగడను ముందుకు తీసికొని వెళ్లడం గురించి వివరించడం జరిగింది. విశాఖపట్నంలో జరగబోయే జనవాణి (జనసేన భరోసా) కార్యక్రమంను ఉద్దేశించి పేద ప్రజాలకు హామీలు పరిష్కరం కానీ ఏమైనా సమస్యలు ఉంటే అర్జీలు స్వీకరించి పవన్ కళ్యాణ్ గారి దృష్టికి తీసుకుని వెళ్లడం జరుగుతుందని తెలియ చేసారు.

## పారిశుద్ధ కార్మికులకు అండగా జనసేన

**ఆముదాలవలస ( జనస్వరం ) :** రాష్ట్రములో పారిశుధ్య కార్మికుల జీతాలు తగ్గింపు, బకాయిల చెల్లింపులు మరియు వారిపట్ల ఈ ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ఏపి మున్సిపల్ వర్కర్స్ & ఎంప్లాయిస్ యూనియన్ ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఆమదాలవలస మున్సిపాలిటీలో కార్మికులు చేపట్టిన సమ్మెకు మద్ధతుగా ఆమదాలవలస నియోజకవర్గం జనసేనపార్టీ ఇంచార్జి పేడాడ రామ్మోహన్ రావు దీక్షలో పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కరోనా కష్టకాలం లో కూడా ప్రాణాలకు తెగించి విధులను నిర్వర్తించిన కార్మికుల జీతభత్యాల బకాయిలు చెల్లించకపోవడంతో పాటు వారి జీతాలలో కోతలు విధించటం అధికార పార్టీ దాష్టికానికి అద్దం పడుతుందని మండిపడ్డారు. తక్షణమే ప్రభుత్వం వీరి బకాయిలు చెల్లించి జీతాలు పెంచి సమ్మెను విరమింప చేయాలనీ కోరారు. లేని పక్షంలో కార్మికుల సమస్యలను అధినేత పవన్ కళ్యాణ్ గారి దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, జనసైనికులు. యూనియన్ ఎంప్లాయిస్, తదితరులు పాల్గొన్నారు.



## #GoodMorningCMSir అని సోషల్ మీడియాను హోరెత్తించిన జనసేన

- ఏపీ రోడ్ల దుస్థితిని చూపిస్తూ 3.55 లక్షల ట్వీట్స్
- 218 మిలియన్ల మందికి చేరువైన ట్వీట్స్

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో రహదారులు ఎంత అధ్వాన్నంగా ఉన్నాయో రాష్ట్ర ముఖ్యమంత్రికి తెలిసేలా #GoodMorningCMSir హ్యాష్ ట్యాగ్ తో డిజిటల్ క్యాంపెయిన్ చేయాలని జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కల్యాణ్ గారు ఇచ్చిన పిలుపునకు విశేష స్పందన లభించింది. శుక్రవారం ఉదయం 8గం.కు శ్రీ పవన్ కల్యాణ్ గారు కోనసీమలోని కొత్తపేట దగ్గర ఉన్న ఛిద్రమైన రోడ్డు వీడియోను పోస్ట్ చేసి #GoodMorningCMSir అని ట్యాగ్ చేశారు.



# తిరుపతి జిల్లా జనసేన నాయకులు మీడియా సమావేశం



**తిరుపతి, (జనస్వరం)** : జనవాణి కార్యక్రమంలో భాగంగా పవన్ కళ్యాణ్ ని కలిసి న్యాయం చెయ్యాలని కోరిన రేణిగుంట మండలం తారకరామానగర్ కి చెందిన 87 ఏళ్ల రాములమ్మ. పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇంఛార్జ్ వినుత కోటా, జిల్లా అధ్యక్షులు Dr. పసుపులేటి హరిప్రసాద్ వారి ఇంటి వద్దకు వెళ్ళి స్థానికులతో వాస్తవాలు తెలుసుకోవడం జరిగింది. ఈరోజు సాక్షి పేపర్లో జనవాణి కార్యక్రమం గురించి విషం చిమ్మే రాతలు రాయడం సిగ్గు చేటు, కలెక్టర్ వాస్తవాలు వెల్లడించారని ప్రగల్భాలు రాశారు. ఈ విషయంపై తిరుపతి సింధూర పార్క్ హోటల్ నందు శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇంఛార్జ్ వినుత కోటా, తిరుపతి ఇంఛార్జి కిరణ్ రాయల్ మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది. స్థానిక ఎమ్మెల్యే , MRO అండతో ఇలాంటి కబ్జాలు చేస్తుంటే, MRO పంపిన రిపోర్టులను కలెక్టర్ రిపోర్ట్ గా ఇవ్వడం ఏంటి! MRO నే అక్రమాలు చేస్తుంటే MRO ఎలాంటి రిపోర్ట్ ఇవ్వగలరు! వీళ్ళు సృష్టించిన ఒక అనుభవ పత్రాన్ని పెట్టుకుని, అది కుడా వై.సి.పి సోషల్ మీడియాలో పెట్టిన ఎంజాయిమెంట్ పత్రాన్ని కలెక్టర్ సాక్షంగా, ఎంక్వైరీ చేసినట్టు పెట్టడం సిగ్గు చేటు!! 2004లో పట్టా ఇస్తే, 2010 లో రాజీవ్ హౌసింగ్ లోన్ లో వారు కట్టుకున్న ఇంటికి అకౌంట్ లో గవర్నమెంట్ డబ్బులు వేస్తే ఇల్లు కట్టుకోలేదనీ పట్టా రద్దు చేశామని చెప్పడం ఏంటి! వాస్తవాలు ఎంక్వైరీ చేశామని కలెక్టర్ చెప్పాలంటే, 2018 ఇప్పుడు ఎవరికీ ఇచ్చామని చెబుతున్నారో అతనికి ఇచ్చిన పట్టాకి సంభందించిన MRO ఆఫీస్ లో పట్టా రిజిస్టర్ లో ఉన్న వివరాలు ఎందుకు ఇవ్వరు! ఎంజాయ్మెంట్ లెటర్ ఇచ్చినపుడు MRO ఆఫీస్ లో ఎంజాయిమెంట్ రిజిస్టర్ లో ఉన్న వివరాలు ఎందుకు ఇవ్వరు! 2018 ఎంజాయిమెంట్ లెటర్ లో 5 సం. గా నివాసం ఉన్నాడని సర్టిఫికేట్ ఇచ్చామన్నారు! 2018 లో రద్దు చేసి, 2018 లో కొత్త వారికి ఇస్తే 5 సం. ఎలా అవుతాయి! 2018 నుండి అతను అక్కడ నివాసం ఉంటే 2022 ఫిబ్రవరి వరకు ఇంటికి కరెంట్ కనెక్షన్ ఎందుకు లేదు! ఇవ్వన్నీ కలెక్టర్ స్థాయి వ్యక్తులు కూడా పరిశీలించకుండా వైసీపీ సోషల్ మీడియాలో వచ్చిన డాక్యుమెంట్లను ఆధారంగా సర్టిఫై చెయ్యడం సిగ్గు చేటు, కబ్జా చేసిన వల్ల దగ్గర ఉన్న వివరాలతో సర్టిఫై చెయ్యడం కాదు! మీ రెవెన్యూ రికార్డులలో ఉన్న డాక్యుమెంట్లు ఇస్తే నిజానిజాలు తెలుస్తుందని తెలిపారు. కలెక్టర్ ఇప్పటికైనా నిజానిజాలు తెలుసుకుని న్యాయం చేస్తేనే ప్రజలు హర్షిస్తారు. కబ్జా చేసినవాడు వైసిపి కార్యకర్త కాదు అని MRO, కలెక్టర్ సర్టిఫై చెయ్యడం సిగ్గు చేటు! వైసిపి డేటాబేస్ MRO, కలెక్టర్ మెయింటైన్ చేస్తున్నారా! బాధితులకు న్యాయం చెయ్యడం మానేసి పవన్ కళ్యాణ్ ని విమర్శిస్తే ప్రజలు గమనిస్తున్నారు. వాళ్ళకి ఎవ్వరి దగ్గర న్యాయం జరగకపోతే పవన్ కళ్యాణ్ దగ్గరకు వెళ్ళారు. త్వరలో న్యాయం జరగకపోతే ఎవరైతే గతంలో పని చేసిన MRO నరసింహులు నాయుడు సంతకంతో దొంగ ఎంజాయిమెంట్ లెటర్లు ఇస్తున్నారో! ఆ mro నరసింహులు ఇళ్లు ముట్టడించి నిజానిజాలు వెలికి తియ్యాల్సి వస్తుందని, ఇలాంటి కబ్జాలు స్థానిక ఎమ్మెల్యే, అనుచరులు రేణిగుంట కుర్రకాల్వా, తారకరామనగర్ లో దాదాపు 2000 ఇంటి పట్టాలు, శ్రీకాళహస్తి పట్టణంలో రాజీవ్ నగర్ కాలనీలో 2000 ఇంటి పట్టాలు వైసీపీ కార్యాలయంలో దొంగ ఎంజోయెంట్ లెట్టర్లు ఇస్తూ 20,000 ఇస్తే కరెంట్ కనెక్షన్, 50,000 ఇస్తే పంచాయతీ పన్ను రసీదులు ఇస్తూ బారీ కుంభకోణం ఎమ్మెల్యే చేస్తున్నాడు. ఆధారాలతో బహిరంగంగా నిరూపిస్తుంది దమ్ము ఉంటే బహిరంగ చర్చకు రావాలని ఎమ్మెల్యేకి సవాలు విసురుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతి పట్టణ అధ్యక్షులు రాజా రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి సుభాషిణి, నాయకులు కీర్తి, ఆనంద్, చందు చౌదరి పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్యం శిబిరం



**పాయకరావుపేట, (జనస్వరం)** : అరట్లకోట గ్రామంలో జనసేన ఆధ్వర్యంలో ఉచిత కంటి వెద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. జనసేన పార్టీ సీనియర్ నాయకులు గెడ్డం బుజ్జి, గ్రామ సర్పంచ్ అప్పలనరస, గ్రామ జనసేన సైనికులు ఆధ్వర్యంలో హైమా కంటి వైద్యం డాక్టర్ శివప్రసాద్ ఉచితముగా అందించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది మాట్లాడుతూ 40మందిని చూడగా అందులో ముగ్గురికి కంటి ఆపరేషన్ పడుతుందని, మిగతా వారికి మెడిసిన్ ఇచ్చారని తెలిపారు. పాయకరావుపేటలోని హైమా కంటి హాస్పటల్లో ఉచితముగా ఆపరేషన్ చేస్తామని డాక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు జనసైనికులు పాల్గొన్నారు.

## వైసీపీ, టీడీపీ నుంచి జనసేనపార్టీ లోకి భారీ చేరికలు




**పాయకరావుపేట (జనస్వరం)** : పాయకరావుపేట మండలం పాల్మన్ పేట పంచాయతీ పరిధిలో గల కొర్లయ్యపేట గ్రామం నుంచి వంక శివ ఆధ్వర్యంలో వైసిపి, టిడిపి పార్టీ నుంచి సుమారు 25 మంది కార్యకర్తలు జనసేన పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారందరికీ జనసేన సీనియర్ నాయకులు గెడ్డం బుజ్జి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా బుజ్జి మాట్లాడుతూ కొర్లయ్య గ్రామం నుంచి పార్టీ లో చేరిన కార్యకర్తలను అభినందించారు. వారికి ఏవిధమైన సహాయం కావలసి వచ్చిన నిరంతరం అందుబాటులో ఉంటు అండగా ఉంటానని వారికి బుజ్జి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నల్లల రాజు, దొడ్డిపట్ల సూర్యచంద్ర, శివ, నల్లబాబు, జగన్నాథం, సురిబాబు, రమణ, బుజ్జి, సింహాచలం, తాతారావు, తదితరులు పాల్గొన్నారు.

## జనసైనికులు లేవనెత్తిన రోడ్డు సమస్యకు స్పందించి పరిష్కరించిన అధికారులు

**యలమంచిలి ( జనస్వరం )** : జనసేన యలమంచిలి నియోజకవర్గం వీరమహిళ మోటూరు శ్రీవేణి ఆధ్వర్యంలో " రోడ్డు వేశారు అంచులు పూడ్చడం మర్చిపోయారా?" అని జనసేన శ్రేణులతో కలసి నిరసన కార్యక్రమం చేపట్టారు. అదేవిధంగా రోడ్లు భవనాలు అధికారులు దృష్టికి కూడా సమస్యను తీసుకువెళ్ళారు. దాని ఫలితంగా నేడు మడుతూరు జంక్షన్ నుండి బెర్మ్ (అంచులు) పనులు జరుగుతున్నాయి అన్నారు. దీనికి ఆమె ఆనందం వ్యక్తం చేస్తూ నేటితో వాహాన చోదకులకు కష్టాలు తీరుతాయి అన్నారు. ఎటువంటి ప్రజా సమస్యలు ను అయినా సరే అధికారులు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం చేయడానికి జనసేన పార్టీ తమ వంతు ప్రయత్నం చేస్తుంది అని ఆమె ఓ ప్రకటనలో తెలిపారు.





# ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న సమస్యలను పరిష్కరించాలి : కదిరి జనసేన నాయకులు


**కదిరి, (జనస్వరం)** : కదిరి నియోజకవర్గం జనసేనపార్టీ ఇంచార్జ్ భైరవ ప్రసాద్ ఆదేశాల ప్రకారం కదిరి ప్రభుత్వ హాస్పిటల్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కదిరి ప్రభుత్వ హాస్పిటల్స్ సూపర్డెంట్ Dr. హుస్సేన్ ని కలిసి పేద మధ్యతరగతి తరగతి ప్రజలు వైద్యుల కొరత వల్ల చాలా ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని సకాలంలో మీరు స్పందించి సమస్యల్ని పరిష్కరించాలని కోరుతూ కదిరి జనసేన పార్టీ తరపున వినతి పత్రం అందించడం జరిగింది. కదిరి హాస్పిటల్ సూపర్డెంట్ Dr. హుస్సేన్ స్పందిస్తూ ప్రభుత్వ హాస్పిటల్ నందు మెరుగైన వైద్యం అందిస్తామని వైద్యుల కొరతను కూడా రెండు లేదా మూడు నెలలో పరిష్కరిస్తామని అత్యవసర సేవల్లో మరింత పెంచుతామని, మా దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను సాధ్యం అయినంత వరకు మేము పరిష్కరించలేని పక్షంలో పై అధికారులకు కూడా విషయం తెలిపి సమస్యను పరిష్కరిస్తామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యనిర్వహణ కమిటీ సభ్యులు లక్ష్మణ కుటాల, ఐటీ వింగ్ కోఆర్డినేటర్ పొరకల రాజేంద్ర, కదిరి నియోజకవర్గం



జనసైనికులు అనిల్ కుమార్, నాగరాజు, గణేష్, చక్రధర్ బాబు, కృష్ణకాంత్, వినయ్ కుమార్, కార్తిక్, సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# కలిసికట్టుగా జనసేన పార్టీని బలోపేతం చేద్దాం

మైలవరం, (జన స్వరం) : జనసేనపార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు, కృష్ణాజిల్లా అధ్యక్షులు బండ్రెడ్డి రామకృష్ణ ఆమోదంతో, మైలవరం జనసేన ఇంచార్జి మరియు అధికార ప్రతినిధి అక్కల రామ్మోహన్ రావు (గాంధీ) నేతృత్వంలో మండల అధ్యక్ష కమిటీ ఏర్పాటు చేశారు. అనంతరం స్థానిక పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ స్థానికంగా జనసేన పార్టీ బలపడుతుందని, అందులోని భాగంగా గ్రామ కమిటీలు, మండల కమిటీలు వేసినట్లు తెలియజేశారు. మండల అధ్యక్షులుగా శీలం బ్రహ్మయ్య, ఉపాధ్యక్షులుగా పడిగల ఉదయ్, గుమ్మడి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శులుగా చంద్రాల మురళీకృష్ణ, పొన్నూరు విజయ్ కుమార్, భూక్యా చిరంజీవి, కుందేటి కళ్యాణి, కార్యదర్శులుగా ఆకుతోట ఈశ్వర్, ఉయ్యూరు నాగరాజు, సిరియాల వర్మ, ఈతకొట్టు నాని, చల్ల నాగరాజు, కూసుమంచి కిరణ్ కుమార్, సంయుక్త కార్యదర్శులుగా దద్దనాల చంద్రకుమారి, తాళ్ల




శివకృష్ణ, మాదాసు సుబ్బారావు, మల్లారపు దుర్గాప్రసాద్, పసుపులేటి నాగరాజు, మాదినేని చిన రామారావు, చిట్టిమాద వెంకటకృష్ణ, సుంకర సత్యనారాయణ, ఆనం విజయ్ కుమార్ నియమించినట్లు తెలిపారు.

# “ జనవాణి ”కి వచ్చిన ఫిర్యాదులను చూసి తాడేపల్లి ప్యాలెస్ మూగబోయింది




**విజయవాడ, (జనస్వరం)** : “జనవాణి”కి సమస్యల వెలువను చూసి తాడేపల్లి ప్యాలెస్ మూగబోయిందని జనసేన పార్టీ విజయవాడ నగర అధ్యక్షులు, రాష్ట్ర అధికార ప్రతినిధి, పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జి పోతిన వెంకట మహేష్ అన్నారు. సోమవారం స్థానిక పశ్చిమ నియోజకవర్గ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జనవాణి – జనసేన భరోసాకు వినతులు వెల్లువెత్తాయని, జోరు వర్షాన్ని కూడా లెక్కచేయకుండా పవన్ కళ్యాణ్ కి బాధితులు వినతిపత్రాలు సమర్పించారంటే సామాన్యుల కష్టాలు జగన్ పాలనలో ఎంత తీవ్రంగా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చని తెలియజేశారు. వైసీపీ ప్రభుత్వానికి హృదయమే కాదు. సామాన్యుల సమస్యలు వినడానికి, చూడడానికి కళ్ళు, చెవులు కూడా లేవని ఎద్దేవా చేశారు. జనసేన నాయకులు, కార్యకర్తలు, అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కి పూలతో ఘన స్వాగతం పలుకుదాం అనుకుంటే... విజయవాడ నగరం పవన్ కళ్యాణ్ కి సమస్యలతో స్వాగతం పలికిందని ప్రజా సమస్యలు విని, పోరాడి పరిష్కరించడానికి నేనున్నానని సామాన్య ప్రజలకు భరోసా కల్పిస్తున్న వ్యక్తి పవన్ కళ్యాణ్ మాత్రమేనని ఆయన అన్నారు. జనవాణి కార్యక్రమం ద్వారా 1200 పైగా వినతి పత్రాలు వచ్చాయంటేనే జగన్ రెడ్డి పరిపాలన ఏవిధంగా ఉందో ప్రజలు అర్థం చేసుకుంటున్నారని తెలిపారు. జగన్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే జనవాణి జనసేన భరోసా ద్వారా స్వీకరించిన వినతి పత్రానికి స్పందించి, పరిష్కారం చూపించాలని డిమాండ్ చేశారు. జగన్ అసమర్థ, దరిద్రమైన పరిపాలనకు కాలం చెల్లిందని, వైసీపీ ప్లీనరీ కోసం వాలంటరీలను డ్వాక్రా మహిళలను అధికారులను బస్సుల్లో తరలించారని, అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని, పెయిడ్ ఆర్టిస్టుల తో ప్లీనరీ సాగిందని, ఈవెంట్ అవగానే మీటింగ్ ఖాళీ అయిపోయిందని, జగన్ ముగింపు ప్రసంగానికి ఖాళీ కుర్చీలు మిగిలాయని, దీని ద్వారా ప్రజా వ్యతిరేకత ఎంత ఉందో అర్థమైపోతుందని, జగన్ కష్ట కాలంలో ఉన్నప్పుడు పాదయాత్ర చేసి షర్మిల పార్టీ నిలబెట్టారని అలాంటి షర్మిలని ఇంటి నుంచి వెళ్ళగొట్టారని, అమ్మతో బలవంతపు రాజీనామా చేయించారని, జగన్ కి మహిళా సాధికారకత గురించి మాట్లాడే నైతికత లేదని, మహిళా సాధికారత అంటే తల్లిని చెల్లిని మోసం చేయడమా అని వైసీపీ శ్రేణులు సీఎం జగన్ ను ప్రశ్నించాలని డిమాండ్ చేశారు.

# మున్సిపల్ కార్మికులకు అండగా నెల్లూరు జిల్లా జనసేన నాయకులు

**నెల్లూరు, (జనస్వరం)** : మున్సిపల్ కార్మికుల సమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కారం అయ్యేంతవరకు జనసేన పార్టీ వారికి అండగా నిలుస్తుందని జనసేన పార్టీ ఉమ్మడి నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర్ తెలిపారు. గూడూరు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట మున్సిపల్ కార్మికులు తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని చేపట్టిన ధర్నా కార్యక్రమానికి మంగళవారం జనసేన పార్టీ మద్దతు తెలుపుతూ వారికి సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మున్సిపల్ శాఖలో పనిచేస్తున్న కార్మికులను పర్మినెంట్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలన్నారు. కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేస్తామని అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం నేడు వారిని మోసం చేయడం దారుణమన్నారు. పారిశుధ్య కార్మికులను పర్మినెంట్ చేయడంతో పాటు, పాత బకాయిలను చెల్లించి, హెల్త్ అలవెన్సు కొనసాగించాలని, పనిముట్లు, పరికరాలు ఇవ్వాలని డిమాండ్ చేసారు. మంత్రులు మారితే కార్మికుల జీతాలు తగ్గడం వైసీపీ ప్రభుత్వ



హయంలో చూస్తున్నామన్నారు. ఆదివారం భీమవరంలో జరగనున్న జనసేన జనవాణి కార్యక్రమంలో పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ దృష్టికి కార్మికుల సమస్యలను తీసుకువెళ్ళి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి పరిష్కారం అయ్యే విధంగా ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన ఐటీ విభాగం నియోజకవర్గ అధ్యక్షులు స్వరూప్, నాయకులు పారిచర్ల భాస్కర్, రాజా, ఇంద్రవర్ధన్, కుమార్, శ్రీనాథ్, సంతోష్, రాజేష్, శివ, సూర్య, సనత్, అవినాష్, సాయి, శంకర్, మోహన్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# పొందూరు మండల గ్రామాల్లో పర్యటించిన జనసేన నాయకులు




**ఆముదాలవలస, (జనస్వరం)** : ఆముదాలవలస నియోజకవర్గం, పొందూరు మండలం, తానేం గ్రామంలో జనసేనపార్టీ ఇంఛార్జ్ పేడాడ రామ్మోహన్ రావు ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలను తెలుసుకోవడం జరిగింది. అలాగే జనసేన పార్టీ సిద్ధాంతాలను ప్రజలకు వివరించారు. ముఖ్యంగా ఆ గ్రామంలో రోడ్లు, మురికి కాలువలు, దోమలు, రోగాలు తో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కొంతమందికి ప్రభుత్వం కేటాయించిన స్థలాలను ఇవ్వకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. ఈ సమస్యలన్నీ జనసేనపార్టీ ఆధ్వర్యంలో పరిష్కారం చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పొందూరు మండల జనసేనపార్టీ నాయకులు చిన్నమనాయుడు, బాబురావు, సురేష్, సూర్య, రమణ, గోపి, ,సిమ్మి నాయుడు, చిన్న, రామకృష్ణ, సింహాచలం, పెద్ద ఎత్తున గ్రామ జనసైనికులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మహిళలు ఉచిత శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోండి

**- జనసేన నాయకులు పెండ్యాల శ్రీలత**

అనంతపురం, (జనస్వరం) : జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ సూచనల మేరకు రాయలసీమ మహిళా విభాగం ప్రాంతీయ కమిటీ సభ్యురాలు పెండ్యాల శ్రీలత ఆధ్వర్యంలో మహిళా సాధికారతవారి ఆర్థికాభివృద్ధి, స్వయం ఉపాధి ఆర్థిక చేయూతను అందించాలనే ఉద్దేశంతో జనసేన పార్టీ మహిళా కార్యాలయం అనంతపురం నందు మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణ, ఎంబ్రాయిడరీ వర్క్, మగ్గం వర్క్, డిజైన్ పెయింటింగ్ వర్క్ వంటి శిక్షణ తరగతులు 13-07-2022 వ తేది బుధవారం నుంచి ప్రారంభించడం జరుగుతుంది. కావున ఆసక్తి ఉన్న మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరుచున్నాము. శిక్షణ పొందాలనుకునే మహిళలు ఈ క్రింది ఫోన్ నెంబర్ ను ఫోన్:9988639999 సంప్రదించి మీ వివరాలు నమోదు చేసుకోవాల్సిందిగా కోరుచున్నామని శ్రీలత తెలిపారు. అలాగే శిక్షణా తరగతులు: ఉదయం : 10:00 గంటల నుంచి మధ్యాహ్నం 2:00 గంటల వరకు, ఆదివారం సెలవు ఉంటుందని పేర్కొన్నారు.




# వైసీపీ ప్రభుత్వములో అధికార దుర్వినియోగం శ్రుతిమించుతోంది

**- చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి దారం అనిత**



**మదనపల్లె, (జనస్వరం)** : జగన్ రెడ్డి ప్రభుత్వాన్ని చేపట్టిన తరువాత అధికార దుర్వినియోగం శ్రుతి మించిపోతుందని చిత్తూరు జిల్లా జనసేనపార్టీ ప్రధాన కార్యదర్శి దారం అనిత తెలిపారు. ప్రజల ఇబ్బందులు పట్టకుండా కేవలం తమ నాయకుల, కార్యకర్తల సౌకర్యం మాత్రం చూసుకుంటున్నారని మండిపడ్డారు. శుక్రవారం జరిగిన వైసీపీ ప్లీనరీ సమావేశాలకు రికార్డ్ స్థాయిలో 1812 ఆర్టీసీ బస్సులను ఉపయోగించారు. ప్రైవేట్ కార్యక్రమాలకు ఆర్టీసీ సెక్యూరిటీ డిపాజిట్ తో పాటు అద్దె జీఎస్టీ కలిపి వసూలు చేస్తారు. వైసీపీ ప్లీనరీకి రాష్ట్రవ్యాప్తంగా 1800 కి మించి బస్సులు తీసుకున్న వాటికి డిపాజిట్ చెల్లించలేదని తెలుస్తుంది. అధికారం తమ దగ్గర ఉందని ఇష్టమొచ్చినట్లు ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని మండిపడ్డారు. నిన్న విజయవాడలో సాయంత్రం 5.30 గంటలకు బస్ స్టాండ్ కిటకిటలాడింది కానీ బస్సులన్నీ వైసీపీ ప్లీనరీకి వెళ్లడంతో ప్రజలు చాలా ఇబ్బందులు పడ్డారు. ముఖ్యమంత్రి మీరు పార్టీ మీటింగులు పెట్టుకొంటే ప్రజలెందుకు ఇబ్బందులు పడాలి? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో జరుగుతున్న ఈ అధికార దుర్వినియోగాన్ని ప్రజలందరూ ఏకమై ముక్త కంఠంతో ఖండించాలని అనిత తెలిపారు.

# గిరిజన సేన – జనసేన కార్యక్రమం



**పాలకొండ, (జనస్వరం)** : గిరిజన సేన – జనసేన కార్యక్రమంలో భాగంగా పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండ నియోజకవర్గం, వీరఘట్టం మండలం, రామాపురం గిరిజన గ్రామంలో జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం వాలంటీర్ మత్స పుండరీకం పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉన్నతమైన వ్యక్తులతోనే వ్యవస్థలో ఉన్నతమైన, ఉత్తమమైన మార్పులు వస్తాయి. ఆ ఉన్నతమైన వ్యక్తి పవన్ కళ్యాణ్ ఆ ఉన్నతమైన, ఉత్తమ మైన వ్యవస్థ ఏర్పాటు చేసేది జనసనపార్టీ అని ఉద్భోదించారు. మన జనసేన పరివారం ఎంత పెద్దదైతే అంత గొప్ప విజయాలు జనసేన పార్టీ సొంతం అవుతాయని తెలియజేసారు. గుండె ధైర్యం అంటే జిమ్ కి వెళ్తే వచ్చేది కాదు. సమస్యల్లో ఉన్న ప్రజలకు అండగా నిలబడి ఆ సమస్య పరిష్కరిస్తే వచ్చే ఆనందమే తెలిపారు. పవన్ కళ్యాణ్ ఓట్లు, నోట్లు, అధికార వ్యామోహంతో రాజకీయాల్లోకి రాలేదు, యువశక్తిని రాజకీయశక్తిగా మార్చడానికి వచ్చారని తెలియజేసారు. సమాజంలో మార్పు రావాలంటే తుపాకులు, కత్తులు పట్టుకొని యుద్ధం చేయటం కాదు. ప్రతి ఒక్కరు ధైర్యంగా నిలబడి అభిప్రాయం చెప్పాలని ఉద్ఘాటించారు. రాజకీయాల్లో మార్పు తీసుకు రావాలంటే బలమైన సంకల్ప బలం ఉండాలని తెలిపారు. రాజకీయాల్లో రాణించాలంటే నాయకులకు కార్యకర్తలకు ఓపిక సహనం చాలా అవసరమని, అవమానాలకు ఎదురొడ్డి నిలబడాలని తెలిపారు. కులం పేరు చెప్పి వ్యక్తులు లాభపడ్డారు తప్పా! కులాలు బాగుపడలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ముందస్తు ఎన్నికలు ఎప్పుడు జరిగిన కాబోయే ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మాత్రమేనని తెలిపారు. పవన్ కళ్యాణ్ గ్రామీణ స్థాయిలో జనసేనపార్టీని బలోపేతం చేసేందుకు ప్రణాళికలు రూపొందించారు. ఈ కార్యక్రమంలో బి.పి. నాయుడు, కుంబిరిక ఢిల్లీశ్వర్, బిడిక వినోద్, బిడిక నవనీత్, గుమ్మడి సుధాకర్, వావిలిపల్లి నాగభూషణం, దండేల సతీష్, కర్నేన సాయి పవన్, అన్ను. రామకృష్ణ, కంటు మురళి తదితర జనసైనికులు పాల్గొన్నారు.

## గాఢ నిద్రలో ఉన్న సీఎంను మేల్కొలుపుతాం



**నెల్లూరు ( జనస్వరం )** : ఈనెల 15,16,17 తేదీల్లో మరోసారి రోడ్ల దుస్థితిపై జనసేన డిజిటల్ క్యాంపెయిన్ నిర్వహిస్తోంది. రోడ్ల మరమ్మత్తుల కోసం కేటాయించిన వేల కోట్ల రూపాయలు దారి మల్లుతున్నాయని, సామాన్యుడి నుంచి వసూలు చేసే రోడ్ సెస్ ఏమైపోతుందని నెల్లూరు జనసేన జిల్లా అధ్యక్షులు చెన్నారెడ్డి మనుక్రాంత్ ప్రెస్ మీట్ లో అన్నారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని రోడ్లన్నీ గుంతలతో దెబ్బతిన్నాయి. మన రాష్ట్రంలో ప్రయాణించడానికి కనీస వసతులు లేవని అంతర్రాష్ట్ర రవాణా ఆసక్తి చూపడం లేదు. ఇతర రాష్ట్రాల నేతలు మన రాష్ట్రంలో మౌలిక వసతులు లేవని హేళన చేస్తూ మాట్లాడుతున్నారు. గాఢ నిద్రలో ఉన్న CM ని మేలుకొలుపుతామని అన్నారు. #GoodMorningCMSir అనే క్యాప్షన్ తో 15, 16, 17 డిజిటల్ ప్రచారంలో జనసేన నాయకులు కార్యకర్తలు మరియు సామాన్యులు కూడా పాల్గొని తమ రోడ్ల దుస్థితిని ప్రదర్శించాలని కోరారు. పన్నులు సెస్ ల రూపంలో వేల కోట్ల రూపాయలు వసూలు చేస్తున్న ప్రభుత్వం మౌలిక వసతుల కల్పనలో విఫలం అయిందని అన్నారు. గతంలో నిర్మించిన రోడ్ల బకాయిలు కాంట్రాక్టర్ల కు చెల్లింపులు చేయలేదని, ఈ నెల 10వ తేదీలోపు 2వేల కోట్ల రూపాయల తో 32 వేల కి.మీ. అయితే 8 వేల కి.మీ. రోడ్లు మరమ్మతులు చేస్తాం అని ప్రగల్భాలు పలికింది వైసీపీ ప్రభుత్వం. కానీ ప్రతి చోటా గుంతల మయంగానే ఉంది. అధ్వాన్నంగా ఉన్న రోడ్ల వల్ల ప్రజలు ఆరోగ్య సమస్యలు తలెత్తున్నాయి. గతేడాది సెప్టెంబర్ 2వ తేదీన కార్యక్రమం నిర్వహించినపుడు సమయంలో తూ తూ మంత్రంగా రోడ్లు పూడ్చి చేతులు దులుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, అధికార ప్రతినిధి సుజయ్ బాబు, రాష్ట్ర కార్యదర్శి కొట్టే వెంకటేశ్వర్లు, అధికార ప్రతినిధి సుధీర్, ఉపాధ్యక్షుడు బద్దిపూడి సుదీర్, జిల్లా కార్యదర్శి రాజేష్, ఎస్వీ సుబ్బయ్య, రాష్ట్ర మహిళా నాయకురాలు విజయలక్ష్మి, జిల్లా కార్యదర్శి పసుపులేటి సుకన్య మరియు ఇతర ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాట తప్పని, మడమ తిప్పని, నిద్దుర పోయిన ముఖ్యమంత్రికి శుభోదయం పలుకుదాం..



విజయనగరం (జనస్వరం) : రాష్ట్రంలో రోడ్ల దుస్థితిపై మరోసారి జనసేన పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు డిజిటల్ క్యాంపెయిన్ ద్వారా గజపతినగరం నియోజకవర్గంలో రోడ్లపై ఉన్న పాడైపోయిన గుంతలను ఫోటోలు తీసి సోషల్ మీడియా ద్వారా ప్రతీ జనసైనికులు ఈ నెల 15,16,17 తేదీల్లో #GoodMorningCM-Sir అని వ్రాసి పోస్టు పెట్టాలని గురువారం పత్రికా సమావేశం ద్వారా పిలుపునిచ్చారు. జనసేన నాయకులు మాట్లాడుతూ గతనెల ముఖ్యమంత్రి నిర్వహించిన మున్సిపల్ అధికారుల సమీక్షలో ఈ జులై నెల 15 నాటికి రోడ్లపై గుంతలు ఉండవని మీడియా ముఖంగా ప్రకటన ఇచ్చారు. ఈ మాటతప్పని, మడమ తిప్పని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రోడ్లు గుంతలు పూడుస్తామన్న సంగతి మరిచారని, నిద్దుర పోయిన ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి కి ఈ డిజిటల్ క్యాంపెయిన్ ద్వారా సోషల్ మీడియా దద్దరిల్లేటట్లు తట్టిలేపాలని అన్నారు. ఈ నెల 10వ తేదీలోపు 2వేల కోట్ల రూపాయల తో 8 వేల కి.మీ. రోడ్లు మరమ్మతులు చేస్తాం అని ప్రగల్భాలు పలికింది ప్రభుత్వం కానీ ప్రతి చోటా గుంతల మయం గానే ఉంది. అధ్వాన్నంగా ఉన్న రోడ్ల వల్ల ప్రజలు ఆరోగ్య సమస్యలు తలెత్తున్నాయి. గతేడాది సెప్టెంబర్ 2వ తేదీన కార్యక్రమం నిర్వహించినపుడు సమయంలో తూ తూ మంత్రంగా రోడ్లు పూడ్చి చేతులు దులుపుకున్నారు. గజపతినగరం నియోజకవర్గంలోను, అన్ని మండలాల్లోనూ, గ్రామాల్లోనూ రోడ్ల పరిస్థితి మరింత అద్దువానంగా మారిందని, ప్రజలంతా తీవ్రఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహారిస్తోందని, జనసేన పిలుపుతో ఈసారి ప్రతీ జనసైనికులు ప్రభుత్వానికి మేలు కొలపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా సీనియర్ నాయకులు మోహన్ రావు, రామకృష్ణ (బాలు) మిడతాన్ రవికుమార్, గజపతినగరం నాయకులు ఆదినారాయణ, శ్రీను, సురేష్ రెడ్డి, చిన్న, సత్యనారాయణ పాల్గొన్నారు.

## రోడ్ల గుంతలపై 15,16,17 తేదీల్లో డిజిటల్ క్యాంపైన్ చేద్దాం

**రైల్వే కోడూరు ( జనస్వరం )** : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అద్వానంగా తయారైన రహదార్ల పట్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రదర్శిస్తున్న నిర్లక్ష్యం ధోరణిని వ్యతిరేకిస్తూ జనసేన పార్టీ ఆదేశాల మేరకు, నిద్ర మత్తులో ఉన్నటువంటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని నిద్ర లేపాలని పిలుపునిచ్చారు. #GoodMorningCmsir అనే ట్యాగ్ తో మొద్దు నిద్రలో ఉన్నటువంటి ప్రభుత్వాన్ని నిద్ర లేపడం కోసం ఈనెల15,16,17 తేదీల్లోంలో ఉండే ప్రతి నియోజకవర్గ మండల పంచాయతీలలో ఉన్నటువంటి రోడ్ల పరిస్థితిని ప్రభుత్వానికి తెలియజేయాలని జనసేన పార్టీ అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారు మరియు PAC చైర్మన్ నాందేళ్ళ మనోహర్ గారు పిలుపుని ఇవ్వడం జరిగింది. ఈ మేరకు రైల్వే కోడూరు జనసేన పార్టీ నాయకులకు అంకిపల్లె అఖిల్ మాట్లాడుతూ జనసేన పార్టీ నాయకులు అంకిపల్లె అఖిల్ మాట్లాడుతూ రైల్వే కోడూరు నియోజకవర్గంలోని హై వే రోడ్ల మీదే కాదు ప్రతి ఊరు, పంచాయితీ ప్రజలకు ఇబ్బంది కలిగించే రోడ్డు దుస్థితి ఏదైనా మీరు ఫోటోలు తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేయండి. #Goodmoring CMsir అని హ్యాష్ టాగ్ తప్పకుండా నోట్ చేసి పోస్ట్ చెయ్యాలని ఈ కార్యక్రమం 15,16,17 తేదీలలో జనసేన ప్రతిష్టాత్మకంగా నిర్వహించనుంది. కావున ప్రజా సంక్షేమాన్ని కాంక్షిస్తూ రైల్వే కోడూరు నియోజవర్గంలోనిని ప్రతీ జనసైనికుడు వీర మహిళా నాయకులు అందరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని జనసేన పార్టీ యువ నాయకులు అంకిపల్లి అఖిల్ కోరారు.





## #GoodMorningCMSir కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**చిత్తూరు ( జనస్వరం )** : జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందించిన #GoodMorningCMSir కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ నియోజకవర్గంలోని ఆరు మండలాల అధ్యక్షులు, కమిటి సభ్యులు, వీర మహిళలు, జనసైనికులు, సీనియర్ నాయకులు, నియోజకవర్గం సమన్వయకర్తలకు పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో రోడ్ల పరిస్థితి అద్వాన్నంగా ఉందని, రోడ్లు ఛిద్రమై విచిత్రంగా తయారైందని, ఈ రోడ్ల మీద ప్రయాణం ప్రజలకు ప్రాణ సంకటంగా మారిందని మదన పోయారు. నిద్ర పోతున్న వారిని మేల్కొలపడం అవుతుంది కాని నిద్ర పోతున్నట్లు నటించే వారిని లేపడం కష్టమని తెలిపారు. మన షియం పరిస్థితి అచ్చం ఇలాగే ఉందని విమర్శించారు. ఇంపార్టెంట్ మినిస్టర్ రోడ్లను బాగుచేసే ఆలోచనలో లేరని ఆగ్రహం వ్యక్తం చేశారు. అందుకే ముఖ్యమంత్రిని మేల్కొలిపి గుడ్ మార్నింగ్ చెప్పి లోపాలని, ప్రజలకు సౌకర్యవంతమైన రోడ్లు వేసే విధంగా చైతన్యం తీసుకురావాలని తెలిపారు. 15, 16, 17 అనగా రేపటి నుండి మూడు రోజుల పాటు జరగనున్న ఈ బృహత్తర కార్యక్రమాన్ని జయప్రదం చేయాలనీ, ఒక నిమిషం ఛిద్రమైన రోడ్డు వద్ద నిలబడి #GoodMorningCMSir అని టాగ్ చేసి పేస్ బుక్, ట్విట్టర్ ద్వారా పోస్ట్ చేయాలనీ తెలిపారు. వైసీపీ అసమర్ధ పాలనను ఎండగట్టాలని, ప్రజలకు సవివిరంగా తెలియజేయాలని చెప్పారు. గతంలో కూడా అడుగుకో గుంత, గజానికో గొయ్యి కార్యక్రమం విజయవంతం అయిందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కార్వేటి నగరం మండల అధ్యక్షులు శోభన్ బాబు, ఉపాధ్యక్షులు సాయి కృష్ణ, విజయ్, జిల్లా సంయుక్త కార్యదర్శి రాఘవ, ప్రధాన కార్యదర్శి నరసింహా, అమర్నాధ్, కృష్ణ, జనసైనికులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రికి శుభోదయం పలుకుదాం : త్యాడ రామకృష్ణ

**విజయనగరం ( జనస్వరం )** : రాష్ట్రంలో రోడ్ల దుస్థితిపై మరోసారి జనసేన పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు డిజిటల్ క్యాంపెయిన్ ద్వారా విజయనగరం నియోజకవర్గంలో రోడ్లపై ఉన్న పాడైపోయిన గుంతలను ఫోటోలు తీసి సోషల్ మీడియా ద్వారా ప్రతీ జనసైనికులు ఈ నెల 15,16,17 తేదీల్లో #GoodMorningCMSir అని వ్రాసి పోస్టు పెట్టాలని జనసేన పార్టీ సీనియర్ నాయకులు త్యాడ రామకృష్ణారావు (బాలు) గురువారం విడుదల చేసిన ఓ పత్రికా ప్రకటన ద్వారా పిలుపునిచ్చారు. గతనెల ముఖ్యమంత్రి నిర్వహించిన మున్సిపల్ అధికారుల సమీక్షలో ఈ జులై నెల 15 నాటికి రోడ్లపై గుంతలు ఉండవని మీడియా ముఖంగా ప్రకటన ఇచ్చారు. ఈ మాటతప్పని, మడమ తిప్పని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రోడ్లు గుంతలు పూడుస్తామన్న సంగతి మరిచారని, నిద్దుర పోయిన ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి కి ఈ డిజిటల్ క్యాంపెయిన్ ద్వారా సోషల్ మీడియా దద్దరిల్లేటట్లు తట్టిలేపాలని అన్నారు. విజయనగరం నియోజకవర్గంలోను,




పట్టణంలోనూ రోడ్ల పరిస్థితి మరింత అద్దువానంగా మారిందని,ప్రజలంతా తీవ్రఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహారిస్తోందని, జనసేన పిలుపుతో ఈసారి ప్రతీజనసైనుకులు ప్రభుత్వానికి మేలుకొలపాలని అన్నారు. #Good-moring CMsir అని హ్యాష్ టాగ్ తప్పకుండా నోట్ చేసి పోస్ట్ చెయ్యాలని ఈ కార్యక్రమం 15,16,17 తేదీలలో జనసేన ప్రతిష్టాత్మకంగా నిర్వహించనుంది. కావున ప్రజా సంక్షేమాన్ని కాంక్షిస్తూ రైల్వే కోడూరు నియోజవర్గంలోనిని ప్రతీ జనసైనికుడు వీర మహిళా నాయకులు అందరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములు అవ్వాలని పిలుపునిచ్చారు.

# హనుమంతరాయ చేపల మార్కెట్ సముదాయంలో సమస్యల వలయం

– మరమ్మతులకు నోచుకోని మార్కెట్
– స్లాబులు బీటలు వారి షాపుల లోపల కురుస్తున్న వర్షం
– ఆందోళనలో వ్యాపారస్తులు
– జనసేనపార్టీ విజయవాడ నగర అధ్యక్షులు, రాష్ట్ర అధికార ప్రతినిధి, పశ్చిమ నియోజకవర్గ ఇంఛార్జ్ పోతిన వెంకట మహేష్



**విజయవాడ, (జనస్వరం)** : కొత్తపేట హనుమంతరాయ చేపల మార్కెట్ ను మంగళవారం జనసేనపార్టీ విజయవాడ నగర అధ్యక్షులు రాష్ట్ర అధికార ప్రతినిధి, పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జి పోతిన వెంకట మహేష్ స్థానిక వ్యాపారస్తులుతో కలసి మార్కెట్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యాపారస్తులు మహేష్ తో చిన్నపాటి వర్షానికే స్లాబ్లు లీక్ అయి, దారాలు దారాలుగా వర్షం షాపు లోపలనే పడుతుందని, అందువలన సరుకు మొత్తం తడిచిపోయి ప్రతి బస్తా సరుకుకు ఐదు వేల నుంచి పది వేలు నష్టపోతున్నామని, నాలుగు సంవత్సరాలుగా ఈ మార్కెట్ కనీస మరమ్మతులకు నోచుకోలేదని, ఎన్నిసార్లు అధికారులకు, స్థానిక శాసన సభ్యునికి తెలియజేసిన వారి వద్ద నుండి స్పందన కరువైందని తెలిపారు. టెర్రస్ బాగు చేస్తామని చెప్పి ఎండాకాలానికి ముందు పగలగొట్టి వదిలేశారని, అందువలన నీరు విపరీతంగా ఇంకిపోయి గోడలు బీటలు వారి నెత్తిపై పెచ్చులు పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. స్లాబ్స్ నుంచి పడుతూన్న నీళ్ల కోసం డబ్బాలు ఏర్పాటు చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని, మొదటి అంతస్తులోనే కాదు గ్రౌండ్ ఫ్లోర్ లో కూడా కింద షాపులులో గోడలు బీటలు వారి స్లాబ్ లో నుంచి నీరు లీకేజీ అవుతుందని తెలిపారు. ఒక్కొక్కసారి కరెంటు షాక్ కొడుతుందని వ్యాపారస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. షాపుల్లో పూర్తిస్థాయి సౌకర్యాలు లేనందువల్ల వ్యాపారం సరిగ్గా జరగక జీవనోపాధి కూడా దెబ్బతింటుందని ఆవేదన వ్యక్తం చేశారు. విజయవాడ మున్సిపల్ కమిషనర్ వ్యాపారస్తుల ఆవేదనను అర్థం చేసుకొని తక్షణమే హనుమంతరాయ చేపల మార్కెట్ ను సందర్శించి వారి సమస్యలను పరిష్కరించాలని మహేష్ కోరారు. ఈ కార్యక్రమంలో 53 డివిజన్ అధ్యక్షులు పొట్నూరి శ్రీను, జనసేన నాయకులు రేకపల్లి శ్రీను, శిగనం శెట్టి రాము స్టాలిన్, పోలిశెట్టి శివ, బావిశెట్టి శ్రీను, సాబిన్కర్ నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# పుట్టపర్తిలో మున్సిపల్ కార్మికులకు జనసేనపార్టీ మద్దతు



**పుట్టపర్తి, (జనస్వరం) :** రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కార్మికులు చేస్తున్న సమ్మెకు పుట్టపర్తి మున్సిపల్ కార్మికులకు జనసేన నాయకులు మద్దతు తెలపారు. ఓడీసీ మండల అధ్యక్షులు మేకల ఈశ్వర్ మాట్లాడుతూ కార్మికుల సమస్యలు పరిస్కారం చెయ్యాలని పుట్టపర్తి మున్సిపాలిటీలో పని చేస్తున్న 6 మంది కార్మికులకు 22 నెలలుగా జీతాలు కూడా ఇవ్వడం లేదని వెంటనే వారికీ జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పేరుకు మాత్రమే జిల్లా అని అభివృద్ధి మాత్రం శూన్యం అని పుట్టపర్తి మున్సిపాలిటీకి నిధులు తేవడంలో పుట్టపర్తి ఎమ్మెల్యే విఫలం అయ్యారని, అలాగే మున్సిపల్ చైర్మన్ కి కమిషన్ ల మీద ఉన్న శ్రద్ధ పుట్టపర్తి అభివృద్ధిపై లేదని దుయ్యపట్టారు. వైసీపీ నాయకులు కార్మికుల సమ్మెకు ఇతర పార్టీ నాయకులు మద్దతు ఇవ్వకూడదు అని కార్మికులకు బెదిరింపులు పెట్టడం వారి చేతగాని తనానికి నిదర్శనం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలాల అధ్యక్షులు అల్లాడి జయరాం, పూల శివ ప్రసాద్, జిల్లా కార్యక్రమాల కమిటీ సభ్యులు గందోడి సతీష్, నాయకులు మారుతీ, వెంకటేష్, ఆది శేషు, సల్లప్ప, పవన్ కళ్యాణ్, జనసైనికులు పాల్గొన్నారు.

# మైపాడు రోడ్డు గుంతలకి వైసీపీ రంగులు



**నెల్లూరు ( జనస్వరం ) :** నెల్లూరు సిటీ నియోజకవర్గంలో నిర్విరామంగా జరుగుతున్న పవనన్న ప్రజాబాట కార్యక్రమాన్ని జనసేన పార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి 61వ రోజున మూలాపేట లోని యాదవ వీధి ప్రాంతంలో నిర్వహించారు. అనంతరం జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారి పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న పార్టీ డిజిటల్ క్యాంపెయిన్ “గుడ్ మార్నింగ్ సీఎం సార్” #GoodMorningCMSir కార్యక్రమాన్ని నెల్లూరు సిటీలోని మైపాడు రోడ్డు వద్ద నిర్వహించి ఆ రోడ్డు పైన గుంతలకు వైసీపీ బులుగు, పచ్చ రంగులను అద్దారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ నెల్లూరు సిటీ నియోజకవర్గంలో 3, 4, 5 డివిజన్లు మైపాడు రోడ్డు కనెక్టివిటీతోనే 50వేలకు పైగా జనాభా నివసిస్తున్నారని, ఈ రోడ్డు పూర్తిగా దెబ్బతినడంతో అందరికీ ఎంతో ఇబ్బందిగా ఉందని పేర్కొన్నారు. 50

# ఆర్థిక సహాయం అందించిన జనసేన నాయకులు

**శ్రీకాకుళం ( జనస్వరం ) :** ఆమదాలవలస నియోజకవర్గం జనసేనపార్టీ నాయకులు కొత్తకోట నాగేంద్ర, కోరుకొండ మల్లేశ్వరరావు, అంపిలి విక్రమ్(ఎంపీటీసీ) ఆధ్వర్యంలో ఉప్పిన వలస గ్రామములో షాక్ తో ఇటీవల చనిపోయిన యువకుడు కుటుంబానికి జనసేన పార్టీ తరఫున 10000 రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఆ కుటుంబానికి ఎల్లపుడూ అండగా ఉంటామని జనసేన పార్టీ తరఫున భరోసా ఇవ్వడం జరిగింది. ఈ సేవా కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు మౌళి, శ్రీను, సంగం నాయుడు, నరేష్, నారాయణరావు, వినోద్ మరియు కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.. ఈ కార్యక్రమంలో ఆర్థికంగా సపోర్ట్ చేసిన జనసేన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ప్రతి ఒక్కరికి కూడా పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాములు తెలియజేసుకుంటున్నామని కుటుంబ సభ్యులు తెలిపారు.




# మన రోడ్డు – మన హక్కు నినాదంతో జనసైనికులు వినూత్న నిరసన




**పెనుగొండ, (జనస్వరం)** : పశ్చిమగోదావరి జిల్లా, పెనుగొండ మండలం రామన్నపాలెంలో ఎంపీటీసీ మోఖమాట్ల కృష్ణ కాంత్ ఆధ్వర్యంలో మన రోడ్డు – మన హక్కు నినాదంతో జనసైనికులు వినూత్న నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బురద నీటితో నిండిన రోడ్డు గుంతలలో వరి నాట్లు వేసి, పడవలును జనసైనికులు వదిలి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సరైన రోడ్డులు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అలాగే ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చి, తక్షణమే రోడ్డు నిర్మాణం చేపట్టాలని జనసేనపార్టీ తరుపున డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో పెనుగొండ మండల జనసేన అధ్యక్షులు కంబాల బాబులు, గ్రామ అధ్యక్షులు గంధ్రోతు సురేష్, జన సైనికులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రోడ్డు సమస్యపై బాబి నాయుడు ఆందోళన, స్పందించి పరిష్కరించిన అధికారులు



**రాజోలు ( జనస్వరం ) :** రాజోలు నియోజకవర్గం మలికిపురం జనసేన నాయకులు బాబి నాయుడు మాట్లాడుతూ మలికిపురం నుంచి విశ్వేశ్వరపురం వేళ్ళే ప్రధాన రహదారి గుంత గుంతలుగా ఉన్నాయని జనసేన తరఫున గళాన్ని వినిపించి వీడియో రూపంలో సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం జరిగింది. దానికి స్పందించిన అధికారులు రోడ్డు మరమత్తు పనులు మొదలుపెట్టారు.. స్పందించి రోడ్డు మరమ్మత్తు పనులు మొదలుపెట్టిన అధికారులు అందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని అన్నారు. అదేవిధంగా దీనికి శాశ్వత పరిష్కారం కూడా త్వరలోనే తీసుకొస్తారని ఆశిస్తున్నాను అన్నారు. ఇది జనసేన విజయం అని ఒక జనసైనికుడిగా గర్వంగా చెబుతున్నాను. ప్రతి ఒక్క జనసేనకుడు మీ గళాన్ని బలంగా వినిపించి జనసేనాని ఆశయ సిద్ధాంతాలకు తోడుగా మన వంతు కృషి చేద్దామని పిలుపునిచ్చారు.

# మద్యపాన నిషేధం ఇంకెప్పుడు చేస్తారు జగన్ రెడ్డి ?



**మదనపల్లి ( జనస్వరం ) :** చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి దారం అనిత మాట్లాడుతూ ముఖ్యమంత్రి గారు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వారి పార్టీ మానిఫెస్టోలో మద్యం వల్ల కుటుంబాలు నాశనం అయిపోతున్నాయని, మద్యాన్ని దశల వారీగా నిషేదిద్దామని నమ్మించారు. అధికారంలోకి వచ్చిన తరువాత అదే పెద్ద ఆదాయ వనరుగా చూస్తున్నారు. అధికార పార్టీ ప్రజల ప్రాణాలు ఏమైపోయినా పర్లేదు గానీ ప్రభుత్వానికి మాత్రం ఆదాయం వచ్చి తీరాలి అని అనుకుంటుంది. ఇప్పటికే రాష్ట్రంలో మద్యం ఏరులై పారుతుంటే నియంత్రించాల్సిన ప్రభుత్వం మద్యం అమ్మకాలు పెంచి ఆ ఆదాయం మీద అప్పులు తేవాలని చూడడం బాధాకరం. జగన్ రెడ్డి ప్రభుత్వం ఇప్పటికే ఏపీ బెవరేజ్స్ కార్పొరేషన్ ఆదాయం చూపించి రూ.8,300 కోట్ల అప్పులు తీసుకొని వచ్చింది. ఇప్పుడు మద్యం మీద పెరిగిన ఆదాయాన్ని చూపించి రూ.25 వేల కోట్ల అప్పులు తీసుకొని రావడానికి ప్రయత్నాలు చేస్తుందని తెలుస్తుంది. ప్రజల ఆరోగ్యం కంటే కూడా ఆదాయం ముఖ్యం అనుకోవడం ఖచ్చితంగా పౌర సమాజం ఖండించాల్సిన అంశం అని అన్నారు.

## మున్సిపల్ కార్మికులకు మద్దతుగా జనసేన



**ధర్మవరం, (జనస్వరం)** : సేవ్ ధర్మవరం కార్యక్రమం 11 వ రోజు జనసేన పార్టీ ఆధ్వర్యంలో ధర్మవరం పట్టణంలోని 5 వ వార్డ్ శారద నగర్, 2 వ వార్డ్ చంద్రబాబు నగర్ లలో నిర్వహిస్తూ ప్రజల కష్టాలను తెలుసుకొని తప్పకుండా జనసేన పార్టీ అధికారంలోకి వచ్చాక ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తామని అదేవిధంగా ఎన్నికలకు ముందు వైసీపీ ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల ఉద్యోగాలు పర్మినెంట్ చేస్తామని హామీ ఇచ్చి ఇప్పటికి కూడా చేయకపోవడంతో దీక్ష చేపట్టిన మున్సిపల్ కార్మికులకు వారికి మద్దతుగా వారి దీక్షల్లో పాల్గొని జనసేన పార్టీ అధికారంలోకి వచ్చాక తప్పకుండా వారికి న్యాయం చేస్తామని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి భరోసా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయుడు నాయక్, పట్టణ నాయకులు అడ్డగిరి శ్యామ్ కుమార్, మత్స్యకార వికాస విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెస్త శ్రీనివాసులు, ధర్మవరం రూరల్ మండల కన్వీనర్ D.నాగ సుధాకర్ రెడ్డి, రామకృష్ణ నాయక్, నారాయణస్వామి, రమేష్, ఈశ్వర్, పేరూరు శ్రీనివాసులు, కోటికి రామాంజి, బండ్ల చంద్రశేఖర్, దాడితోట కృష్ణయ్య, నీలూరు లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## "గుడ్ మార్నింగ్ సీఎం సార్ " : రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర



**కడప ( జనస్వరం )** : రైల్వే కోడూరు నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర పత్రికా సమావేశంలో మాట్లాడుతూ మొద్దునిద్ర పోతున్న ఈ ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రిని నిద్రలేపే విధంగా ఈనెల 15,16,17 మూడురోజులు #Good-MorningCMSir అనే పేరుతో డిజిటల్ క్యాంపైన్ జనసేన పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా చేయి సందర్భంలో కడప జిల్లాలో కుడా ప్రతి జనసైనికుడు, కార్యకర్తలు, వీరమహిళలు, నాయకులు పాల్గొని దిగ్విజయం చేయాలని పిలుపు నిచ్చారు. వైసీపీ ప్రభుత్వం వచ్చిన 3 సంవత్సరాలలో 22,750 కోట్లు బడ్జెట్ లో రోడ్ల కోసం ప్రవేశపెట్టిన ఎక్కడా రోడ్డు వేసిన పాపాన పోలేదు అని ఏద్దేవా చేశారు. పెట్రోలు మీద ఒక సంవత్సరానికి సెస్ వసూలు 750 కోట్లు వస్తోందని ఈ మూడు సంవత్సరాల సెస్ వసూలు ఏమయిందని, మరియు సెస్ ను తనఖా పెట్టి తెచ్చిన అప్పు 6500 కోట్లు ఏమయిందని నిలదీశారు. ప్రతి ఒక్కరు ఈ ప్రభుత్వం యొక్క దమన నీతిని, ఎండగట్టి ప్రజల ముందుంచాలని సూచించారు.

## ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డిని అడ్డుకున్న జనసేన నాయకులు



అనంతపురం, (జనస్వరం) : అనంతపురం అర్బన్ & జిల్లా అధ్యక్షులు టి.సి.వరుణ్ ఆదేశాల మేరకు జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మర నాగేంద్ర, జనసేన పార్టీ ఆధ్వర్యంలో అనంతపురం నగరంలోని స్థానిక 41వ డివిజన్ జనశక్తి నగర్ లో గడపగడపకు కార్యక్రమానికి విచ్చేసిన అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డిని అడ్డుకొని జనశక్తి నగర్ ఇల్లు పట్టాలు, OTS పేరుతో తీసుకున్న డబ్బులను మంజూరు చేయాలని నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా అనంతపూర్ అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ రేపు నెల 15వ తారీఖున ఇల్లు పట్టాలు అలాగే మంజూరు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు పొదిలి బాబురావు, రాప్తాడు ఇంచార్జ్ సాకే పవన్ కుమార్, నగర ఉపాధ్యక్షులు జక్కిరెడ్డి ఆదినారాయణ, నగర ప్రధాన కార్యదర్శి దరాజ్ భాషా, నగర కార్యదర్శిలు విశ్వనాథ్, మురళి, సంపత్, సువర్ణమ్మ, నగర సంయుక్త కార్యదర్శి ఆకుల అశోక్, నెట్టిగంటి హరీష్, జిల్లా సంయుక్త కార్యదర్శి విజయకుమార్, జిల్లా కార్యక్రమాల నిర్వహణ కమిటీ సభ్యులు జుట్టూరు మాధవయ్య, అజయ్, నాయకులు పాలకుంట వెంకటేష్, పవన్, వెంకటరాముడు తదితరులు పాల్గొనడం జరిగింది.

## నిద్రలో వున్న సీయంను మేల్కొపుతాం : వబ్బిన సత్యనారాయణ

శృంగవరపుకోట ( జనస్వరం ) : రహదారి మార్గాలు ఎలా వున్నాయో చూపిస్తూ ఈ నెల 15,16,17 తేదీ ల్లో మరోసారి రోడ్ల దుస్థితిపై డిజిటల్ క్యాంపేనింగ్ చేయాలని జనసేనపార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఆదేశాలు జారీ చేసింది. శృంగవరపుకోట నియోజకవర్గం సీనియర్ నాయకులు వబ్బిన సత్యనారాయణ మాట్లాడుతూ ఎక్కడికి అక్కడ రోడ్డు గుంతలు వుండడం వలన ప్రయాణానికి వీలుగా లేకుండా ప్రమాదాలుకు గురి కావలసిన వస్తుంది. వర్షము వస్తే గుంతలు కనబకపోవటం వలన నరకం ప్రయాణము అవుతుంది. అని ఇకనైనా మేల్కొని రోడ్ల నిర్మాణం దృష్టి సారించాలని ముఖ్యమంత్రి గారికి ఎంతైనా తెలియజేయడం కొరకు డిజిటల్ క్యాంపేనింగ్ నిర్వహించడం జరుతుందన్నారు.

## అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ స్కూల్ పై చర్యలు తీసుకోండి



**పుట్టపర్తి, (జనస్వరం)** : సత్యసాయి జిల్లా ఓడీసీ మండలంలో ఉన్న ప్రైవేట్ స్కూల్ & కాలేజ్ లకు ప్రభుత్వం నిర్ణయించిన ఫీజులకంటే అధిక ఫీజులు వసూల్ చేస్తున్న స్కూల్ లపై చర్యలు తీసుకోవాలని మండల విద్యాశాఖ అధికారికి జనసేన నాయకులు వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ మండల అధ్యక్షులు మేకల ఈశ్వర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన ఫీజులు మాత్రమే వసూల్ చెయ్యాలనే ఆదేశాలు ఉన్నప్పటికీ కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యం మాత్రం ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కి విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి ముక్కుపిండి వసూలు చేస్తున్నారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఫీజులు వివరాలు నోటీస్ బోర్డులో ఉంచాల్సిన ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు నోటీస్ బోర్డ్ లో ఉంచడం లేదు. ఇంత ఫీజులు ఎందుకు అని ప్రశ్నించిన తల్లిదండ్రులకు మా స్కూల్ లో సీట్లు లేవు అని సమాధానం చెప్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రుల జనసేన దృష్టికి తీసుకొచ్చారని చెప్పారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం స్కూల్ లలో నోట్ బుక్స్ విక్రయించే రాదు. కానీ ఒడిసి మండలంలో ఉన్న ప్రైవేట్ స్కూల్ మరియు కాలేజీలలో కచ్చితంగా అదే స్కూల్లోనే పుస్తకాలు కొనుగోలు చేయాలని ఒత్తిడి తెస్తూ వారు చెప్పిన రేట్లకు పుస్తకాలు కొనాలని డిమాండ్ చేస్తున్నారని అలాగే పుస్తకాలు విక్రయించేందుకు ప్రత్యేక కౌంటర్లు కూడా స్కూల్లో ఏర్పాటు చేశారని తల్లిదండ్రులు వాపోయారు అని తెలిపారు. ఓడీసీ మండలంలో ఉన్న స్కూల్ & కాలేజ్ లలో ప్రభుత్వం నిర్ణయించిన ఫీజు రెట్లను స్కూల్ లలో నోటీసు బోర్డులో ఫీజుల రేట్లు కూడా తల్లిదండ్రులకు తెలిసే విదంగా ఏర్పాటు చేసి ప్రభుత్వం నిర్ణయించిన రేట్లు కంటే ఎక్కువ ఫీజులు వసూలు చేస్తున్న స్కూల్ మరియు కాలేజీలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల నాయకులు కొండబోయన సతీష్, ధనుంజయ, లక్ష్మీపతి, ప్రసాద్, సద్దాం హుస్సేన్, అరిగేల శ్రీనివాసులు, రహంతుల్లా, రాజశేఖర్, భార్గవ్, గోవర్ధన్, రాజు జనసైనికులు పాల్గొన్నారు.

## కెటి రోడ్డు నిర్మాణం 2 సంవత్సరాల ఐన పూర్తి చేయలేకపోయారు



**- ముప్పావు కిలోమీటర్ కెటి రోడ్డు వేయడానికి ఎన్ని సంవత్సరాలు కావాలి**

**- జనసేన పార్టీ విజయవాడ నగర అధ్యక్షులు పోతిన వెంకట మహేష్**

**విజయవాడ, (జనస్వరం)** : రాష్ట్రంలో రోడ్ల అధ్వాన్న పరిస్థితిలో పై జనసేన పార్టీ పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారు ఇచ్చిన పిలుపు మేరకు గుడ్ మార్నింగ్ సీఎం సార్ కార్యక్రమంలో భాగంగా పశ్చిమ నియోజకవర్గం లో ప్రధాన రహదారి అయిన కె టి రోడ్డు నిర్మాణానికి వేసిన శిలాఫలకానికి జనసేన పార్టీ విజయవాడ నగర అధ్యక్షులు పోతిన వెంకట మహేష్ నల్ల రిబ్బన్లు కట్టి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ ముప్పావు కిలో మీటర్ రోడ్డు వేయడానికి రెండు సంవత్సరాల సమయం కావాలా అని ప్రశ్నించారు. వెల్లంపల్లి శ్రీనివాస్ ఇంటి ముందు, మేయర్ ఇంటి ముందు రోడ్డు వేసుకోడానికి డబ్బులు, కాంట్రాక్టర్లు దొరుకుతారు. కానీ వేలాది మంది ప్రజలు రాకపోకలు సాగించే కెటి రోడ్డు నిర్మాణం పై మాత్రం నిర్లక్ష్యం ప్రదర్శిస్తారని ఎద్దేవా చేశారు. సీఎం సర్ మేల్కొండిరాజధాని విజయవాడ నగరంలో ప్రధాన రహదారి నిర్మాణానికి రెండు సంవత్సరాల సమయం కావాలా అని ? వైసిపి ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాస్ నిర్లక్ష్య వైఖరిని గ్రహించాలని, కెటి రోడ్డుపై గతంలో రెండుసార్లు గోతులు పడ్డ ఈ రోడ్డుకు మరమ్మతులు చేయడానికి శ్రమదానం చేశామని, అదేవిధంగా ఈ రోడ్డు నిర్మాణానికి నిధులు కేటాయించాలని పదిసార్లకు పైగా ధర్నాలు నిరసనలు చేశామని తెలియజేశారు. అందువలన నిధులు మంజూరు అయ్యాయని, ఇది కేవలం జనసేన పార్టీ పోరాట ఫలితమేనని, రెండు నెలలోపు కేటీ రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేయకపోతే భారీ ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నెమళ్ళ సంజీవరావు, గురు మదన్ కుమార్, పెద్ద దుర్గారావు, రెడ్డిపల్లి నవీన్, స్టాలిన్, నల్లబెల్లి కనక, పొట్నూరి శ్రీను, పులి చేరి రమేష్, దుర్గారావు, బావిశెట్టి శ్రీను, పోలిశెట్టి శివ, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యలను తీర్చాలని డిమాండ్ చేసిన GK వసంత



**విశాఖపట్నం ( జనస్వరం )** : GVMC పారిశుద్ధ్య కార్మికులకు కనీస వసతులు, వనరులు, కనీసం చీపుర్లు కూడా కల్పించకుండా వాటి కోసం మంజూరు చేసిన ధనాన్ని దారి మళ్లిస్తున్న ప్రభుత్వానికి వ్యతిరేకంగా సమ్మెలో జనసేన 33వ వార్డు కార్పొరేటర్, ఫ్లోర్ లీడర్ GK వసంత పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ ఎలక్షన్ల ముందు ఇచ్చిన హామీలు గాలికి వదిలేసిన జగన్మోహన్ రెడ్డి ప్రజలకి కనబడకుండా తిరుగుతున్నాడన్నారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా కష్టాలు, కన్నీళ్లు కనబడుతున్నాయి. చెత్త బుట్టలో వెయ్యాలి ఈ చేత గాని పాలన చేస్తున్న ఈ చెత్త ప్రభుత్వాన్ని. అర్హత గల మున్సిపల్ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలి. పనిముట్లు కూడా సరఫరా చేయకుండా పని చేయమంటే ఎలా? కార్మికులు తమ సొంత డబ్బుతో పనికి పరికరాలు కొనుక్కోవడం దారుణమని అన్నారు. సంక్షేమ పథకాలేవీ వారికి అందటం లేదు. నవరత్నాల పేరుతో సంక్షేమ పథకాలు ఏవి మున్సిపల్ కార్మికులకు అందవు. దశాబ్దాలుగా పనిచేసి 60 ఏళ్లకే రిటైర్ మెంట్ అయితే ఒక్క బెనిఫిట్ కూడా వారికి వర్తించటం లేదు. ఇస్తున్న హెల్త్ అలవెన్సు ఆరు వేల రూపాయలు కూడా ఆపేశారు దానిని పునరుద్ధరించాలి. టైం స్కేల్ అనేది లేకుండా వారి చేత పనులు చేయిస్తున్నారు. నెలలో 30 రోజులు పని చేస్తే ఇరవై నాలుగు రోజులకే లెక్కగట్టి జీతం ఇవ్వటం అమానుషమన్నారు. ఈ సమ్మెలో జనసేన నాయకులు ఆకుల సంతోషి, నీలం రాజు, GK గోపికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధి వైసీపీ ప్రభుత్వానికి పట్టదా?

**ఎమ్మిగనూరు, (జనస్వరం)** : అధికార వైసిపి పార్టీ గ్రామాల అభివృద్ధిని పూర్తిగా విస్మరించిందని ఎమ్మిగనూరు నియోజకవర్గం జనసేనపార్టీ ఇంచార్జ్ రేఖ గౌడ్ విమర్శించారు. పల్లె పల్లెకు జనసేన కార్యక్రమంలో భాగంగా ఎమ్మిగనూరు మండలంలోని గుడికల్, కందనాతి, గ్రామాల్లో పర్యటించి గ్రామ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు కావస్తున్నా సరైన సౌకర్యాలు కల్పించడంలో వైసిపి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని గ్రామ ప్రజలను కేవలం వాళ్ల అవసరాలకు వాడుకుంటూ కేవలం ఓటర్లుగానే భావిస్తున్నారని విమర్శించారు. గుడికల్, కందనాతి, గ్రామాల్లో తాగునీటి సమస్యలు రహదారుల సమస్య డ్రైనేజీ సమస్యలు ఇలా ఎన్నో సమస్యలు ఉన్నపటికీ నిమ్మకు నీరెత్తినట్లు వైసీపీ ప్రభుత్వ వైఖరి ఉందని ఇప్పటికైనా అధికార పార్టీలో మార్పు రాకపోతే మా జనసేన పార్టీ తరపున గ్రామ సమస్యపై పార్టీ కార్యకర్తలగా పోరాటానికి సిద్ధంగా వున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధికారి ప్రతినిధి రాహుల్ సాగర్, రాష్ట్ర చేనేత వికాస్ రాష్ట్ర కార్యదర్శి రవి ప్రకాష్, గుడికల్ గోరంట్ల, హనుమంతు, కందనాతి నరేంద్ర, ధర్మ, షబ్బీర్, రమేష్, రషీద్, గుడికల్ కందనాతి గ్రామ జనసైనికులు పాల్గొన్నారు.



## మున్సిపల్ కార్మికుల సమ్మెకు మద్దతు




**పిఠాపురం, (జనస్వరం)** : పిఠాపురం పట్టణంలో మూడు రోజులుగా మున్సిపల్ కార్మికులు నిరవధిక సమ్మె రాష్ట్ర వ్యాప్తంగా చేబట్టారు. అందులో భాగంగా పిఠాపురం మున్సిపల్ కార్యాలయం ఎదురుగా ఏఐటీయూసీ నాయకులు సాకా రామకృష్ణ అధ్యక్షన చేబట్టిన 3వ రోజు సమ్మెకు మద్దతుగా జనసేన పార్టీ పిఠాపురం నియోజకవర్గ ఇంచార్జి మాకినీడి శేషుకుమారి సంఘీభావం తెయజేశారు. ఈ సందర్భంగా కార్మికులతో మమేకమై వర్షం అనిచూడకుండా సమ్మెలో పాల్గొన్నారు. కార్మికులను చూసి చలించిపోయారు. న్యాయమైన డిమాండ్ లను ఖచ్చితంగా తీర్చవలసి ఉందని మీడియాతో మాట్లాడారు. పారిశుద్ధ్య కార్మికులు లేకపోతే పరిసారులు శుభ్రంగా ఉండవని కరోనాలాంటి భయంకరమైన వైరస్ ఈరోజుల్లో కొలువుతీరుతూన్నాయని, ఇలాంటి పరిస్థిలో పారిశుద్ధ్య కార్మికులు విధులు నిర్వహించకపోతే పారిశుద్ధ్యం పడకేస్తుందని వారు అడుగుతున్న డిమాండ్లు న్యాయబద్దంగా ఉన్నాయని సమానంగా పనిచేయించుకొని ప్రభుత్వం సమానవేతం ఇవ్వాలని పాదయాత్రలో పలికి పర్మింట్ హామీ నెరవేర్చాలని పెండింగ్ లోఉన్న హెల్త్ అలెవెన్స్ తక్షణమే ఇవ్వాలన్నారు. సీపీఎస్ రద్దు చేస్తానని ముక్తి కంఠంతో అన్న మాట నిలబెట్టుకోవలన్నారు. ఆప్కో స్ లో రిటైర్మెంట్ అయితే రిటైర్మెంట్ బెనిఫిట్స్ మరియు వారి పిల్లలకు ఉద్యోగం ఇవ్వాలన్నారు. కార్మికులు కోరే డిమాండ్లు మాట తప్పకుండా మడం తిప్పకుండా నెరవేర్చాలని నేను విన్నాను నేను ఉన్నాను బరోసా జగన్మోహన్ రెడ్డి కార్మికులకు న్యాయం చేసి నిరోపించుకోవాలని సవాల్ విసిరారు. అలాగే ఈ కార్మికులకు భీమవరంలో జరగబోయే 17వ తారీఖున మా అధినేత జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ జనవాణి కార్యక్రమంలో అర్జీలు ఇచ్చి రాష్ట్ర వ్యాప్తంగా కలిసి ఈ సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పుణ్య మంతుల సూర్యనారాయణమూర్తి, మాజీ కౌన్సిలర్ వేణు నారాయణరావు, గొల్లప్రోలు మండల అధ్యక్షుడు అమరాది వల్లి రామకృష్ణ, గోపు సురేష్, గంగిరెడ్ల సూరిబాబు, యంధ్రపు శ్రీనివాసు, మాదేపల్లి పద్మరాజు, కంద సోమరాజు, పబ్బినీడి దుర్గాప్రసాద్, నామ శ్రీకాంత్, కొనమచిలి దుర్గాప్రసాద్, రాజు, స్వామి, రాజేష్, అప్పన్న, కార్మికులు, నాయకులు, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ ఎమ్మెల్యేను ప్రశ్నించిన జనసేన నాయకులు పూల శివప్రసాద్



పుట్టపర్తి ( జనస్వరం ) : కొత్తచెరువులోని 2,3వ వార్డులలో సచివాలయాల ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే దుద్దికుంట శ్రీధర్ రెడ్డి విచ్చేశారు. జనసేన పార్టీ మండల కన్వీనర్ పూల శివప్రసాద్ పుట్టపర్తి నియోజవర్గంలోని మేజర్ పంచాయతీ అయిన కొత్తచెరువులో గడిచిన మూడు సంవత్సరాల కాలం నుండి ఎటువంటి అభివృద్ధికి నోచుకోలేదని ఎమ్మెల్యేని నిలదీశారు. పంచాయతీ నిధులు దుర్వినియోగం అయి సంవత్సరాలు గడుస్తున్న వాటిపైన చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. కొత్తచెరువు కూడలి రోడ్డులో డివైడర్ల పైన ఉన్న వీధిలైట్లు కూడా నెలల తరబడి పని చేయకున్నా ఇంతవరకు వాటిని మరమ్మతులు చేయలేదన్నారు. జనసేన పార్టీ ఆధ్వర్యంలో BC కాలనీలో పర్యటించి ప్రజలతో మమేకమవ్వగా అక్కడ రోడ్లకి సరైన సైడ్ కాలువలు లేక రోడ్లు మొత్తం మురికి గుంటలుగా తయారైపోయాయని , పంచాయతీ వారు కనీసం శానిటైజేషన్ కూడా చేయట్లేదని ప్రజలు వాపోతున్నారన్నారు. దర్గా వీధిలో ఉన్న మసీదు దగ్గర ఉన్న రోట పరిస్థితి కూడా డ్రైనేజీ కాలవలు లేక అధ్వానమైన దుస్థితిలో ఉందని ఎమ్మెల్యే ముందు ఆవేదన వ్యక్తం చేశారు. వీటి అన్నిటి పైన తక్షణమే తగిన నిధులు కేటాయించి పనులు పూర్తి చేయాలని ఎమ్మెల్యేని నిలదీయగా, త్వరలోనే పరిష్కారం చేస్తామని ఎమ్మెల్యే స్పందించారు.

## వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన రాజోలు జనసేన నాయకులు

రాజోలు, (జనస్వరం) : రాజోలు నియోజకవర్గం సఖినేటిపల్లి మండలం టేకిశెట్టి పాలెం గ్రామంలో వరద ప్రభావిత ప్రాంతాలను జనసేన నాయకులు సందర్శించి వారి అవసరాలను అడిగి తెలుసుకుని వారికి ఎటువంటి ఇబ్బంది వచ్చినా మేము ఉన్నామని భరోసాని కల్పించారు. ప్రభుత్వం నుంచి రావలసిన సహాయ సహకారాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. వరద ప్రభావం ఎక్కువగా ఉన్నందున అందరూ కూడా పునరావాస కేంద్రాలకు వెళ్లాల్సిందిగా జనసేన నాయకులు బాధితులకు తెలియజేశారు. అదేవిధంగా అధికారులు బాధితులకు సరైన సమయంలో ఆహారాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టేకిశెట్టి పాలెం గ్రామ సర్పంచ్ దేవి దుర్గ తాతయ్య నాయుడు, ఉప సర్పంచ్ కటిక రెడ్డి మహేష్, జనసేన నాయకులు గెద్దం మహాలక్ష్మి ప్రసాద్, మండెల బాబి నాయుడు, గ్రామ శాఖ అధ్యక్షుడు రావూరి తేజ, మండల కమిటీ మెంబర్ గణేష్ నాయుడు, మేడిచర్ల దుర్గాప్రసాద్, గ్రామస్తులు, జనసేన నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.



## మున్సిపల్ కార్పొరేషన్ కార్మికుల సమ్మెకు మద్దతుగా నెల్లూరు జనసేన పార్టీ

నెల్లూరు ( జనస్వరం ) : మున్సిపల్ కార్పొరేషన్ కార్మికుల 4వ రోజు సమ్మెకు మద్దతుగా నెల్లూరు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు చెన్నారెడ్డి మనుక్రాంత్, జనసేన నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మనుక్రాంత్ మాట్లాడుతూ ఎలక్షన్ల ముందు ఇచ్చిన హామీలు గాలికి వదిలేసిన జగన్మోహన్ రెడ్డి ప్రజలకి కనబడకుండా తిరుగుతున్నాడన్నారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా కష్టాలు, కన్నీళ్లు కనబడుతున్నాయి. చెత్త బుట్టలో వెయ్యాలి ఈ చేత గాని పాలన చేస్తున్న ఈ చెత్త ప్రభుత్వాన్ని. అర్హత గల మున్సిపల్ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలి. పనిముట్లు కూడా సరఫరా చేయకుండా పని చేయమంటే ఎలా? కార్మికులు తమ సొంత డబ్బుతో పనికి పరికరాలు కొనుక్కోవడం దారుణమని అన్నారు. సంక్షేమ పథకాలేవీ వారికి అందటం లేదు. నవరత్నాల పేరుతో సంక్షేమ పథకాలు ఏవి మున్సిపల్ కార్మికులకు అందవు. దశాబ్దాలుగా పనిచేసి 60 ఏళ్లకే రిటైర్ మెంట్ అయితే ఒక్క బెనిఫిట్ కూడా వారికి వర్తించటం లేదు. ఇస్తున్న హెల్త్ అలవెన్సు ఆరు వేల రూపాయలు కూడా ఆపేశారు దానిని పునరుద్ధరించాలి. టైం స్కేల్ అనేది లేకుండా వారి చేత పనులు చేయిస్తున్నారు. నెలలో 30 రోజులు పని చేస్తే ఇరవై నాలుగు రోజులకే లెక్కగట్టి జీతం ఇవ్వటం అమానుషం. వీరి సమస్యలను అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారి ఆధ్వర్యంలో జరుగుతున్న జనవాణి జనసేన భరోసా దృష్టికి తీసుకెళ్తామని భరోసా ఇచ్చారు. వారి న్యాయమైన కోరికలు పరిష్కరించే వరకు మున్సిపల్ కార్మికులకు అండగా జనసేన పార్టీ తరపున మేము నిలబడతామని తెలిపారు. గత నాలుగు రోజులు గా మున్సిపల్ కార్మికులు తమ న్యాయమైన కోర్కెలు తీర్చాలంటూ చేస్తున్న సమ్మెకు జనసేనపార్టీ జిల్లానాయకులు పాల్గొని మద్దతు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు సిఐటియు నాయకులతో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, అధికార ప్రతినిధి కలువాయి సుదీర్, భీమ, ఖలీల్, హేమచంద్ర, రాజా తదితరు జనసైనికులు పాల్గొన్నారు.

